

TGTEL/25/A1713

# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక :236 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 9 సెప్టెంబర్ 2026 | వెల : 4/-

# స్పీకర్ చర్యలు తీసుకుంటారు కదా?




- శాసనసభ నిబంధనలను ఉల్లంఘిస్తే స్పీకర్ చర్యలు తీసుకుంటారు కదా
- ఏజీని ప్రశ్నించిన హైకోర్టు
- హైకోర్టు ఆదేశాలపై పిటిషన్ వేసిన ప్రభుత్వం
- వాదనలు వినిపించిన ఏజీ
- ప్లకార్డులు, వ్యతిరేక రాతలతో ఉన్న టీషర్టులు ధరించి లోపలికి వెళ్లే ప్రయత్నం చేశారన్న ఏజీ

హైదరాబాద్

అసెంబ్లీ బయట జరిగిన పరిణామాలపై హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను సవరించాలంటూ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు ముగిశాయి. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి వెళ్లకుండా అడ్డుకోవద్దంటూ పోలీసులను హైకోర్టు సోమవారం ఆదేశించింది. మహిళా ఎమ్మెల్యేలు, ఇతర బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పట్ల అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకొని నివేదిక సమర్పించాలంటూ డీజీపీని హైకోర్టు ఆదేశించింది. ఈ ఉత్తర్వులను సవరించాలంటూ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై అడ్వకేట్ జనరల్ - మిగతా3లో



## నా వడోదరా అద్భుతం

- ప్రధాని మోదీ భావోద్వేగం
- వడోదరా ప్రజలు చేపట్టిన స్వచ్ఛతా కార్యక్రమంపై ప్రధాని ప్రశంసలు
- అలకపాన్పు ఎక్కిన మేనమామకు ఇప్పుడు పని దొరికింది
- విపక్షాలపై మోదీ సెటైర్లు
- వడోదరలో రూ.35 వేల కోట్లకుపైగా ప్రాజెక్టులకు శ్రీకారం
- 2,800 కి.మీ. డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ పూర్తి
- 250కుపైగా ట్రక్కుల సరుకును ఒకే రైలులో తరలించిన ఘనత
- స్వచ్ఛతను పండగల స్ఫూర్తితో కొనసాగించాలని ప్రజలకు పిలుపు

# రెండోరోజూ అదే 'వే'డీ'


- ఢీ అంటే ఢీ అన్న అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్
- అటు అసెంబ్లీలో, ఇటు బయట పోటాపోటీ వ్యూహాలు
- రాజకీయ ఆధిపత్యం కోసం రెండు పార్టీల ప్రయత్నాలు
- రాష్ట్ర మంత్రులు, అసెంబ్లీ కార్యదర్శితో పలుమార్లు భేటీ అయిన ముఖ్యమంత్రి
- తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిపై చర్యల విషయంలో మంత్రాంగం.. సస్పెన్షన్ తీర్మానంపై చర్చ
- అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్‌కుమార్, హరీశ్‌రావు మధ్య మాటల యుద్ధం



హైదరాబాద్


అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల ఢీ అంటే ఢీ రెండోరోజూ కొనసాగింది. అసెంబ్లీ వర్షాకాల సమావేశాల మొదటిరోజు సోమవారం బీఆర్ఎస్ నేతలు నల్ల టీ షర్టులు ధరించి రావడం, వారు లోపలికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడం, 'అనుచిత వ్యాఖ్యల వ్యవహారంతో'పరిస్థితి ఉద్రిక్తంగా మారడం తెలిసిందే. కాగా మంగళవారం కూడా అదే వాతావరణంలో ఉభయ సభలు జరిగాయి. ఈ అంశంపై రాజకీయ ఆధిపత్యం సాధించేందుకు రెండు పార్టీలు పోటీలు పడి వ్యూహాలు రచించాయి. ఇక అసెంబ్లీ బయట కూడా ఇదే తీరు కొనసాగించాయి. అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ టి.హరీశ్‌రావుల మధ్య మాటల యుద్ధం - మిగతా3లో

## వాయు కాలుష్యంపై కేంద్రం సర్వే..



- లక్నో టాప్, హైదరాబాద్ 19, విశాఖ 21
- స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ 2026 ర్యాంకుల్లో లక్నోకు అగ్రస్థానం
- 10 లక్షల జనాభా నగరాల కేటగిరీలో ఢిల్లీకి 21వ ర్యాంక్
- విశాఖతో కలిసి 21వ ర్యాంక్ పంచుకున్న దేశ రాజధాని నగరం
- గాలి నాణ్యతతో కాకుండా కాలుష్య నియంత్రణ చర్యల ఆధారంగా ఈ ర్యాంకులు
- హైదరాబాద్‌కు 19వ స్థానం, ముంబైకి 28వ ర్యాంక్

## బ్రిక్స్ సదస్సు వేళ ప్రధాని మోదీ, పుతిన్ భేటీ




- ద్వైపాక్షిక వాణిజ్యం, రక్షణ, ఆర్థిక సహకారంపై చర్చ!
- సెప్టెంబర్ 11న భేటీ కానున్న మోదీ, పుతిన్
- అజెండాలో ఎస్‌యూ-57 విమానాల డీల్
- వెల్లడించిన క్రెమ్లిన్ అధికార ప్రతినిధి



## వచ్చే ఏడాదే బుల్లెట్ రైలు పరుగులు

- రైల్వే మంత్రి కీలక ప్రకటన
- వచ్చే ఏడాది మే, జూన్‌లో బుల్లెట్ రైలు ట్రయల్స్
- 2 నుంచి 4 నెలల తర్వాత అధికారికంగా ప్రారంభం
- తొలి బాడీ ఫ్రేమ్ ఇప్పటికే సిద్ధమైందన్న అశ్వినీ వైష్ణవ్
- సూరత్-వాపి మార్గం డిసెంబరులో పూర్తయ్యే అవకాశం
- గంటన్నరలో ముంబై నుంచి వడోదరకు

# తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డి సస్పెండ్



- ప్రకటించిన మండలి ఛైర్మన్
- శాసన మండలిలో తాతా మధు, నవీన్‌కుమార్ రెడ్డిని సస్పెండ్ చేయాలని తీర్మానం ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్‌బాబు
- మూజువాణి పద్ధతిలో ఓటింగ్ నిర్వహించిన ఛైర్మన్
- సెషన్ మొత్తానికి సస్పెండ్ చేసినట్టు ప్రకటించిన ఛైర్మన్

హైదరాబాద్

శాసనసభ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యల వ్యవహారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిపై మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సస్పెన్షన్ వేటు వేశారు. ఇద్దరినీ సస్పెండ్ చేయాలని శాసనమండలిలో మంత్రి శ్రీధర్‌బాబు తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిపై మూజువాణి పద్ధతిలో ఓటింగ్ నిర్వహించిన ఛైర్మన్ సెషన్ మొత్తానికి ఇద్దరు ఎమ్మెల్సీలను సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు. అనంతరం మండలి వాయిదా పడింది. అంతకుముందు సభాపతి గౌరవానికి భంగం కలిగించే వ్యాఖ్యలు చేసిన తాతా మధు, నవీన్‌రెడ్డిపై క్రమశిక్షణ చర్యలకు సిఫార్సు చేస్తూ చేసిన తీర్మానానికి- మిగతా3లో

## అరాచకాలను అరికట్టేందుకు అమిత్ షా శాఖ ఏం చేస్తోంది?

- ఢిల్లీలో మణిపురి సంగీతకారుడి కొట్టిచంపిన ఘటనపై రాహుల్‌గాంధీ స్పందన
- ఈశాన్య రాష్ట్రాల ప్రజలకు ఢిల్లీలో భద్రత ఉందా అంటూ ప్రశ్న
- కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, ఢిల్లీ పోలీసుల తీరుపై విమర్శలు



## సెప్టెంబర్‌లోనూ వర్షాల లోటే

సెప్టెంబర్‌లో దక్షిణ ద్వీపకల్పంలో వర్షాల పరిస్థితి బలహీనంగానే ఉండే అవకాశం

ఏపీలో 45 శాతం, కేరళలో 24 శాతం వర్షపాతం లోటు

తెలంగాణలో 8 నుంచి 10 వరకు అక్కడక్కడా వర్షాలు



# ఏఐఐబీ సహకారంతో స్కూళ్లకు మహర్దశ

- ప్రభుత్వ పాఠశాలలకు సరికొత్త రూపు
- నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల (టీపీఎస్) ఏర్పాటు
- అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థలకు దీటుగా టీపీఎస్‌లను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.
- కొత్తగా 73 టీపీఎస్‌ల నిర్మాణానికి తాజాగా పరిపాలనా అనుమతులు మంజూరు




హైదరాబాద్

తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలకు సరికొత్త రూపు ఇవ్వడంతో పాటు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల (టీపీఎస్) ఏర్పాటును వేగవంతం చేస్తోంది. అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థలకు దీటుగా టీపీఎస్‌లను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా కొత్తగా 73 టీపీఎస్‌ల నిర్మాణానికి తాజాగా పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ఈ పాఠశాలల నిర్మాణానికి మొత్తం రూ.699.89 కోట్లను ఖర్చు చేయనున్నారు. ఇందులో రాష్ట్ర బడ్జెట్ నుంచి రూ.209.96 కోట్లు కేటాయించగా.. - మిగతా3లో

# నా వడోదరా అద్భుతం

అభివృద్ధి పనులను ప్రశ్నించే వారిపై ప్రధాని నరేంద్ర మోదీ తనదైన శైలిలో సెటైర్లు వేశారు. డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ వల్ల ట్రక్కు డ్రైవర్ల పరిస్థితి ఏంటని ప్రశ్నించే నారాజ్ ఫూఫా (అలకపాన్పు ఎక్కిన మేనమామ) ఒకరు ఉంటారని వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఆ నారాజ్ ఫూఫాకు కూడా పని దొరికిందంటూ చురకలు అంటించారు. గుజరాత్‌లోని వడోదరలో రూ.35 వేల కోట్లకుపైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన మోదీ, 2047 నాటికి భారత్‌ను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.



**'నారాజ్ ఫూఫాకు పని దొరికింది**

డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ మోదీ ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. ఈ కారిడార్ వల్ల ట్రక్కుల అవసరం తగ్గితే ట్రక్కు డ్రైవర్ల పరిస్థితి ఏంటని కొందరు ప్రశ్నిస్తారని అన్నారు. అలాంటి వారిని నారాజ్ ఫూఫాగా అభివర్ణించారు. 'ట్రక్ డ్రైవర్ల పరిస్థితి ఏంటి? ట్రక్కులు ఎక్కడికి వెళ్తాయి? ట్రక్కులు కొనుగోలు చేసిన వారి పరిస్థితి ఏంటి?' అంటూ వారు ప్రశ్నిస్తారని మోదీ అన్నారు. ఇప్పుడు ఆ నారాజ్ ఫూఫాకు కూడా పని దొరికిందని చమత్కరించారు. ఎవరి పేరును ప్రస్తావించకుండానే ఈ వ్యాఖ్యలు చేశారు.

**250 ట్రక్కుల సరుకు ఒకే రైలులో!**

డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ సామర్థ్యాన్ని వివరించేందుకు మోదీ ఓ ఉదాహరణ చెప్పారు. ఇటీవల ముంబైలోని జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ నుంచి వడోదరకు డబుల్‌స్టాక్ కంటైనర్ రైలు నడిచిందని తెలిపారు. ఒకే రైలులో రెండు వరుసల్లో కంటైనర్లను తరలించినట్లు చెప్పారు. ఈ ఒక్క రైలు ప్రయాణంలో తరలించిన సరుకు 250కుపైగా ట్రక్కులు మోసే సామర్థ్యానికి సమానమని వివరించారు. ఇలాంటి రైళ్లతో సరుకు రవాణా వేగంగా జరగడంతో పాటు ఇంధనం, సమయం, రవాణా ఖర్చులు కూడా ఆదా అవుతాయని చెప్పారు.

**2,800 కి.మీ. ఫ్రైట్ కారిడార్ పూర్తి**

దేశంలో సరుకు రవాణా వ్యవస్థలో కీలక మార్పునకు కారణమవుతున్న డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ పనులు పూర్తయ్యాయని ప్రధాని ప్రకటించారు. తూర్పు, పశ్చిమ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్లు కలిపి మొత్తం 2,800 కిలోమీటర్ల పొడవు ఉన్నాయని తెలిపారు. దేశ వాణిజ్యం, సరుకు రవాణాకు ఈ కారిడార్లు వెన్నెముకగా మారుతున్నాయని మోదీ అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్‌కు ఇవి లైఫ్‌లైన్‌లా పనిచేస్తున్నాయని చెప్పారు. గతంలో ప్రయాణికుల రైళ్లు, సరుకు రైళ్లు ఒకే ట్రాక్‌పై నడిచేవని, దీంతో ప్రయాణికుల రైళ్ల వేగంతో పాటు సరుకు రవాణా కూడా నెమ్మదించేదని తెలిపారు. ప్రత్యేకంగా సరుకు రైళ్ల కోసం ఏర్పాటు చేసిన కారిడార్ అందుబాటులోకి రావడంతో ఈ సమస్య పరిష్కారమైందన్నారు.

**100 కి.మీ. ప్రయాణం- సగం సమయంలోనే!**

ఫ్రైట్ కారిడార్ వల్ల సరుకు రవాణా వేగం గణనీయంగా పెరిగిందని మోదీ చెప్పారు. గతంలో సరుకు రైలు 100 కిలోమీటర్లు ప్రయాణించడానికి సుమారు 6.5 గంటలు పట్టేదని, ఇప్పుడు అదే దూరాన్ని సగం కంటే తక్కువ సమయంలో చేరుకుంటోందన్నారు. ట్రక్కులో సాధారణంగా 30 గంటలు పట్టే సరుకు రవాణా, ఫ్రైట్ కారిడార్ ద్వారా 10 నుంచి 12 గంటల్లో పూర్తవుతోందని వివరించారు. దీనివల్ల ఇంధన వినియోగం తగ్గుతుందని, రవాణా ఖర్చులు ఆదా అవుతాయని, సమయం కూడా మిగులుతుందని చెప్పారు. పర్యావరణానికి కూడా ఇది మేలు చేస్తుందని పేర్కొన్నారు.

ప్రస్తుతం తూర్పు, పశ్చిమ ఫ్రైట్ కారిడార్లపై రోజుకు 430కుపైగా సరుకు రైళ్లు నడుస్తున్నాయని మోదీ తెలిపారు.

**2014కు ముందు ఫైళ్లు తిరిగాయ్!**

డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ ప్రాజెక్టుపై గత ప్రభుత్వాన్ని కూడా మోదీ విమర్శించారు. ఈ ప్రాజెక్టు ఆలోచన 2004లో ప్రారంభమైందని, 2006లో పనుల కోసం ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేసినా 2014 వరకు ప్రాజెక్టు పనులు ముందుకు సాగలేదని అన్నారు. ఏళ్ల తరబడి ఫైళ్లు ఒక కార్యాలయం నుంచి మరో కార్యాలయానికి తిరుగుతూనే ఉండేవని ఎద్దేవా చేశారు. 2014 తర్వాత కేంద్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ప్రాజెక్టు పనులను వేగవంతం చేశామని చెప్పారు. గుజరాత్‌లో తనకు లభించిన అనుభవం, అక్కడి ప్రజల నుంచి నేర్చుకున్న పాఠాలను ఢిల్లీకి తీసుకెళ్లానని మోదీ తెలిపారు. ఆ అనుభవంతో దేశవ్యాప్తంగా అభివృద్ధి పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లామని చెప్పారు.

**రూ.35 వేల కోట్ల పనులు**

వడోదరలో నిర్వహించిన నమో ఫర్ వికసిత్ భారత్ కార్యక్రమంలో మోదీ రూ.35 వేల కోట్లకుపైగా విలువైన పలు ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. వీటిలో పశ్చిమ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్‌కు సంబంధించిన మూడు కీలక విభాగాలు, రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారి పనులు, గుజరాత్ ప్రభుత్వానికి సంబంధించిన అభివృద్ధి ప్రాజెక్టులు ఉన్నాయి. న్యూ సనంద్, న్యూ మకర్‌పురా, న్యూ ఉంబర్‌గావ్, న్యూ జేఎన్‌పీటీ నుంచి సరుకు రైళ్లను మోదీ ప్రారంభించారు. టాండా రోడ్-వడోదర మధ్య ప్రయాణికుల రైలు సేవలను కూడా ప్రారంభించారు.

**గతిశక్తికి పెద్దపీట**

దేశ అభివృద్ధిలో కనెక్టివిటీ, మౌలిక వసతులకు అత్యంత ప్రాధాన్యం ఉందని ప్రధాని చెప్పారు. పంద్రాగస్టు సందర్భంగా ఎర్రకోట నుంచి చేసిన ప్రసంగంలో ప్రస్తావించిన సప్తధార సంకల్పంలో గతిశక్తి కూడా ఒకటని గుర్తు చేశారు. దేశంలోని వివిధ రవాణా మార్గాలను సమన్వయం చేయడం, సరుకు రవాణాను వేగవంతం చేయడం, లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గించడం ద్వారా గతిశక్తి ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలపై కోచింగ్ ఖర్చుల భారం తగ్గించేందుకు కేంద్రం మరో కీలక అడుగు వేస్తోందని మోదీ తెలిపారు. దేశంలోని అత్యుత్తమ ఉపాధ్యాయులతో విద్యార్థులకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందించే వ్యవస్థను తీసుకురావాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ప్రతి ఏడాది పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే పిల్లల కోచింగ్ కోసం మధ్యతరగతి కుటుంబాలు పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు చేస్తున్నాయని చెప్పారు. అలాంటి కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు.

**ఏఐలో యువత నిపుణులు కావాలి**

ప్రపంచం వేగంగా మారుతోందని దానికి అనుగుణంగా విద్య, ఉద్యోగాలు, నైపుణ్యాల అవసరాలు కూడా మారుతున్నాయని ప్రధాని అన్నారు. గతంలో డిగ్రీలకు మాత్రమే ప్రాధాన్యం ఉండేదని, ఇప్పుడు నైపుణ్యాలు కూడా అంతే ముఖ్యమని చెప్పారు. ప్రత్యేకంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో భారత యువత నైపుణ్యాలు పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఏఐలో భారత యువత ప్రపంచస్థాయిలో నిపుణులుగా ఎదగాలని ఆకాంక్షించారు. 2047 నాటికి దేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని మోదీ మరోసారి స్పష్టం చేశారు. రవాణా నుంచి విద్య, నైపుణ్యాల వరకు అన్ని రంగాల్లో ఆధునిక మార్పులు తీసుకురావడమే వికసిత్ భారత్ దిశలో కీలకమని పేర్కొన్నారు.

**నా వడోదరా అద్భుతం.. ప్రధాని మోదీ భావోద్వేగం**

గుజరాత్‌లోని వడోదరా నగరవాసులపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. తన పర్యటనకు స్వాగతంగా ప్రజలందరూ ఏకమై నగరాన్ని శుభ్రం చేయడానికి చేపట్టిన 'స్వచ్ఛతతో స్వాగతం' కార్యక్రమాన్ని చూసి తన హృదయం గర్వంతో ఉప్పొంగిపోయిందని ఆయన అన్నారు. నేడు మహారాజా సయాజీరావ్ యూనివర్సిటీలో జరిగిన 'నమో 4 వికసిత్ భారత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. "నిన్న నేను ఒక వీడియో చూశాను. నా వడోదరాను చూసి నా ఛాతీ గర్వంతో ఉప్పొంగిపోయింది. అద్భుతం!" అంటూ నగర ప్రజల భాగస్వామ్యాన్ని కొనియాడారు. తన పర్యటనకు ముందు నగరం మొత్తం ఒక ప్రజా ఉద్యమంలా మారి శుభ్రత కార్యక్రమాలు చేపట్టడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం వడోదరాలోని ప్రతి కుటుంబంలో స్వచ్ఛతపై సరికొత్త వాతావరణాన్ని సృష్టించిందని పేర్కొన్నారు. ఈ స్వచ్ఛతా స్ఫూర్తిని రాబోయే పండుగలైన గణేశ్ చతుర్థి, నవరాత్రి, దీపావళి వరకు కొనసాగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. "ఈసారి గణపతి వచ్చినప్పుడు, ఆయన ఆశీస్సులన్నీ వడోదరాపైనే కురుస్తాయని నేను భావిస్తున్నాను" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ పరిశుభ్రతా కార్యక్రమాన్ని కేవలం తాత్కాలికంగా కాకుండా, శాశ్వత పౌర నిబద్ధతగా మార్చుకోవాలని సూచించారు.

"ఇప్పుడు మనం ఒక సంకల్పం తీసుకుందాం. వడోదరాను మళ్లీ అపరిశుభ్రంగా మారకుండా చూసుకుందాం" అని గుజరాతీలో ప్రజలను కోరారు. ప్రధాని మోదీ తన పర్యటనలో భాగంగా రూ.35,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో వెస్టర్న్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ (డబ్ల్యూడీఎఫ్‌సీ), కొత్త రైల్వే సేవలు, జాతీయ రహదారుల ప్రాజెక్టులు, గృహ నిర్మాణం, నీటి సరఫరా వంటివి ఉన్నాయి. వడోదరా మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ స్వచ్ఛతా కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, పౌరులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు, ఎన్జీవోలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో భాగంగా 20 లక్షల మొక్కలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కాగా, మోదీ కార్యక్రమానికి 'బుక్‌మైషో' ద్వారా ఉచిత రిజిస్ట్రేషన్లు నిర్వహించగా, గంటలోనే అందుబాటులో ఉన్న సీట్లన్నీ నిండిపోవడం, మరో 42,000 మందికి పైగా వెయిటింగ్ లిస్ట్‌లో ఉండటం విశేషం.

# అరాచకాలను అరికట్టేందుకు అమిత్ షా శాఖ ఏం చేస్తోంది?

ఢిల్లీలో మణిపుర్‌కి చెందిన సంగీత కళాకారుడిని కొట్టి చంపిన ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ రాజధానిలోనే ఇంటి బయట ఓ తండ్రిని కొట్టి చంపడం ఆందోళనకరమని పేర్కొన్నారు. పెరుగుతున్న ఈ అరాచకాలను అరికట్టడానికి అమిత్? షా హోం మంత్రిత్వ శాఖ ఏం చేస్తోందని ప్రశ్నించారు. ఈ ఘటనపై వెంటనే దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. అలాగే ఈశాన్య రాష్ట్రాలకు చెందిన ప్రజల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'ఇంటి బయట శబ్దం తగ్గించమని చెప్పేందుకు కిందికి వెళ్లిన ప్రముఖ మణిపురి సంగీతకారుడిని కొట్టి చంపారు. దేశ రాజధానిలో తన ఇంటి బయటే ఓ తండ్రి హత్యకు గురయ్యారు. ఇలాంటి ఘటనలు వరుసగా జరుగుతున్న నేపథ్యంలో ఢిల్లీలో నివసిస్తున్న ప్రతి ఈశాన్య ప్రాంతాల కుటుంబం ఒకే ప్రశ్న అడుగుతోంది. ఇక్క మేం సురక్షితంగా ఉన్నామా? ముఖ్యంగా ఈశాన్య ప్రాంతాలకు చెందిన ప్రజలపై జరుగుతున్న ఘటనలను అరికట్టేందుకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, ఢిల్లీ పోలీసులు ఏం చేస్తున్నారు. పెరుగుతున్న అరాచకాన్ని నియంత్రించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలి. త్వరిగతిన దృరాప్తు జరిపి, దోషులను న్యాయ స్థానం ముందు నిలబెట్టాలి' అని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

**ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణం : పవన్ ఖేడా**

మరోవైపు ఈ ఘటనపై కాంగ్రెస్ నేత, రాజ్యసభ ఎంపీ పవన్ ఖేడా కూడా తీవ్రంగా స్పందించారు. సంగీతకారుడి మృతి చుట్టు నెలకొన్న పరిస్థితులకు దారి తీసిన సంస్కృతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సృష్టించాయని ఆరోపించారు. 'దీనిని మద్యం మత్తులో జరిగిన హింసాత్మక ఘటనగా కొట్టిపారేయవచ్చు. కానీ దీని వెనక ఇంకా చాలా ఉంది. గత కొన్నేళ్లుగా బహిరంగ ప్రదేశాల్లో భారీ డీజేలు, రచ్చ చేయడం, నిబంధనలను బేఖాతరు చేయడాన్ని ప్రభుత్వం అలవాటుగా మార్చింది. చట్టాన్ని కఠినంగా అమలు చేయాల్సింది పోయి, అధికారంలో ఉన్నవారు కళ్లు మూసుకోవడం వల్లే నేరస్థుల్లో భయం లేకుండా పోయింది. ఈ దారుణానికి దారితీసిన వాతావరణాన్ని సృష్టించిన బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పించుకోలేదు' అని పవన్? ఖేడా అన్నారు. ఈ ఘటనపై ఈశాన్య భారత (నార్త్ ఈస్ట్) కమ్యూనిటీ ప్రతినిధి సంగీతా దేవి కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. విక్రమ్ సింగ్ కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని, ఆయన కుటుంబ భవిష్యత్తును ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

**ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి**

పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, మణిపుర్?కు చెందిన సంగీతకారుడు చోంగ్థామ్ విక్ర సింగ్ (54) ఢిల్లీలోని కిలోక్రి గ్రామంలో కొన్నేళ్లుగా నివసిస్తున్నారు. సోమవారం తెల్లవారుజామున ఆయన ఇంటి సమీపంలో కొందరు ధాబా, డెలవరీ సిబ్బంది మద్యం సేవిస్తూ గట్టిగా అరుస్తున్నారు. దీంతో సింగ్ బయటకు వచ్చి శబ్దం తగ్గించాలని కోరారు. ఇరువురి మధ్య వివాదం తలెత్తడంతో వారు విక్రమ్? సింగ్?పై పిడిగుద్దులు, దెబ్బలతో దాడి చేసినట్లు పోలీసులు వెల్లడించారు. తీవ్రసంగా గాయపడిన విక్రమ్?ను ఆయన కుమారుడు వెంటనే హోలీ ఫ్యామిలీ ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. అయితే చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారని తెలిపారు. ఈ ఘటనపై సన్?లైట్? కాలనీ పోలీస్? స్టేషన్ పీసీఆర్? కాల్ రావడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారని పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని, దాడికి దారితీసిన పరిస్థితులు, విక్రమ్ మృతికి కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు.

**ఏడుగురు అరెస్ట్**

ఘటనకు సంబంధించి పోలీసులు ఏడుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. అలాగే ఓ బాలుడిని కూడా అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై తదుపరి చర్యలు కొనసాగుతున్నాయి. దాడి వెనుక ఉన్న పూర్తి కారణాలను తెలుసుకునేందుకు పోలీసులు విచారణ చేపట్టారు. విక్రమ్ సింగ్ మృతికి ఈశాన్య విద్యార్థి సంఘం కూడా సంతాపం తెలిపింది. ఢిల్లీ విశ్వవిద్యాలయానికి చెందిన నార్త్ ఈస్ట్ స్టూడెంట్స్ సొసైటీ ఆయనను గౌరవనీయమైన మణిపురి సంగీతకారుడిగా పేర్కొంది.

## బ్రిక్స్ సదస్సు వేళ ప్రధాని మోదీ, పుతిన్ భేటీ

బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి ముందు, సెప్టెంబర్? 11న ఢిల్లీలో భారత ప్రధాని నరేంద్ర మోదీతో, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భేటీ కానున్నారు. ఈ విషయాన్ని రష్యా అధికార ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ మంగళవారం వెల్లడించారు. తాము కొత్త అణు విద్యుత్ కేంద్రాల ఏర్పాటుపై భారత్‌తో చర్చల కోసం ఎదురుచూస్తున్నామని పెస్కోవ్? చెప్పారు. తమ ఎజెండాలో భారత్‌కు ఎస్‌యూ-57 విమానాల విక్రయం కూడా ఉందని ఆయన తెలిపారు. "భారతదేశం మా వ్యూహాత్మక భాగస్వామి. మేము భారత్?ను అత్యంత ముఖ్యమైన మిత్రదేశంగా పరిగణిస్తాం. ఇరుదేశాల నాయకుల మధ్య సత్సంబంధాలు ఉన్నాయి. ఇరుదేశాల మధ్య వాణిజ్య చెల్లింపుల్లో అధిక భాగం సొంత కరెన్సీల్లోనే జరుగుతోంది. ఇది క్రమంగా ఇంకా పెరుగుతోంది. రక్షణ, ఇంధనం, రవాణా, శాస్త్ర, సాంకేతిక, అంతరిక్ష రంగాల్లో ఇరుదేశాల మధ్య సహకారం విస్తరిస్తోంది" అని పెస్కోవ్ పేర్కొన్నారు.

**మోదీ, పుతిన్ చాలా సన్నిహితులు**

ఢిల్లీలో సెప్టెంబర్ 12 నుంచి బ్రిక్స్ సదస్సు ప్రారంభం కానుంది. ఇందులో పాల్గొనేందుకు రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్‌కు రానున్నారు. ఈ నేపథ్యంలో క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ కీలక విషయాలు వెల్లడించారు. రష్యా, ఉక్రెయిన్? వివాదానికి శాంతియుత పరిష్కారాన్ని కనుగొనే ప్రయత్నాల్లో తన వంతు సహకారాన్ని అందించడానికి భారతదేశం చూపుతున్న సుముఖతను మాస్కో స్వాగతిస్తున్నట్లు ఆయన తెలిపారు. "మరో రెండు రోజుల్లో అధ్యక్షుడు పుతిన్? తన భారత పర్యటనను ప్రారంభిస్తారు. మోదీ, పుతిన్?లు వ్యక్తిగతంగా సన్నిహితులు అనే విషయం మీకు తెలుసు. వారు తమ సంబంధాల విషయంలో ఎంతో ఆచరణాత్మకంగా వ్యవహరిస్తారు. మన ఉమ్మడి ఎజెండాలోని, ద్వైపాక్షిక సంబంధాల్లోని అత్యంత సున్నితమైన అంశాలను కూడా బహిరంగంగా, నిర్మాణాత్మకంగా చర్చించగలిగేంత నిజాయితీ, నమ్మకం వారి మధ్య ఉన్నాయి. ఇది కచ్చితంగా మన మధ్య సహకారానికి సరికొత్త అవకాశాలను తెరుస్తుంది" అని పెస్కోవ్ అన్నారు. భారతదేశంలో కొత్త అణు విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడంపై చర్చల కోసం రష్యా ఎదురుచూస్తోందని పెస్కోవ్ తెలిపారు. భారతదేశానికి సుఖోయ్?-57 యుద్ధవిమానాల విక్రయం కూడా తమ ఎజెండాలో ఉందని ఆయన వెల్లడించారు. కొన్ని దేశాలు తమ కరెన్సీలను రాజకీయ అణచివేతకు ఒక సాధనంగా వాడుకుంటున్నాయని ఆయన ఆరోపించారు.

## సెప్టెంబర్‌లోనూ వర్షాల లోటే

సెప్టెంబర్ నెలలో వర్షాలు దేశవ్యాప్తంగా ఒకేలా ఉండే పరిస్థితి కనిపించడం లేదు. కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండగా, దక్షిణ భారతదేశంలో పలు ప్రాంతాల్లో మాత్రం వర్షాల తీవ్రత తక్కువగానే ఉంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, కేరళలో ఇప్పటికే వర్షపాత లోటు కనిపిస్తోంది. మరోవైపు తెలంగాణలో రానున్న రోజుల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. తాజా అంచనాల ప్రకారం దక్షిణ ద్వీపకల్పంలో రాబోయే రోజుల్లో వర్షాల పరిస్థితి ప్రాంతాల వారీగా మారనుంది.

**ఏపీలో 45 శాతం వర్షపాతం లోటు**

జూన్ 1 నుంచి సెప్టెంబర్ 7 వరకు నమోదైన వర్షపాతాన్ని పరిశీలిస్తే, ఆంధ్రప్రదేశ్‌లో సాధారణం కంటే 45 శాతం తక్కువ వర్షం నమోదైంది. దేశంలోని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో అధిక వర్షపాత లోటు ఉన్న ప్రాంతాల్లో ఏపీ కూడా ఉంది. రానున్న రోజుల్లో కోస్తాంధ్ర, రాయలసీమలో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉన్నప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా విస్తారమైన వర్షాలు కురిసే పరిస్థితి ప్రస్తుతానికి లేదు. అయితే వాతావరణ పరిస్థితుల్లో కీలక మార్పు చోటుచేసుకునే అవకాశం ఉంది. సెప్టెంబర్ 11 ప్రాంతంలో వాయవ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతం, ఉత్తర ఆంధ్రప్రదేశ్-- దక్షిణ ఒడిశా తీరాల సమీపంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది.

**తెలంగాణకు వరుసగా వర్ష సూచన**

తెలంగాణలో రానున్న రోజుల్లో వర్షాల అవకాశాలు క్రమంగా పెరగనున్నాయి. ఐఎండీ తాజా బులెటిన్ ప్రకారం సెప్టెంబర్ 8, 9 తేదీల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. సెప్టెంబర్ 10, 11 తేదీల్లో కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశముంది. ఆ తర్వాత 12 నుంచి 14 వరకు రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అంటే తెలంగాణలో వెంటనే భారీ వర్షాల పరిస్థితి కాకుండా, రానున్న రోజుల్లో వర్షాల విస్తృతి పెరిగే అవకాశం కనిపిస్తోంది.

**తమిళనాడుకు భారీ వర్ష సూచన**

దక్షిణాదిలో మరో ముఖ్యమైన మార్పు తమిళనాడులో కనిపించనుంది. సెప్టెంబర్ 8 నుంచి 14 వరకు తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్‌లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా సెప్టెంబర్ 11, 12 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. రాయలసీమలో కూడా సెప్టెంబర్ 8 నుంచి 12 వరకు అక్కడక్కడా వర్షాలు పడే అవకాశం ఉంది. కోస్తాంధ్రలో సెప్టెంబర్ 8 నుంచి 14 వరకు చెదురుమదురు నుంచి కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**కేరళలోనూ లోటు**

కేరళలో జూన్ నుంచి సెప్టెంబర్ 7 వరకు 24 శాతం వర్షపాతం లోటు నమోదైంది. రాబోయే రోజుల్లో మాత్రం కేరళ, మాహే ప్రాంతాల్లో కొన్ని దశల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. సెప్టెంబర్ 8, 9 తేదీలతో పాటు 13, 14 తేదీల్లోనూ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. అయితే కేరళలో కొన్ని ప్రాంతాల్లో వేడి, ఉక్కపోత పరిస్థితులు కూడా కొనసాగుతున్నాయి. అందువల్ల రాష్ట్రంలో వాతావరణం ప్రాంతాల వారీగా మారే అవకాశం ఉంది.

**కర్ణాటకలోనూ మారనున్న వాతావరణం**

ఉత్తర కర్ణాటకలో సెప్టెంబర్ 8 నుంచి 14 వరకు అక్కడక్కడా వర్షాలు పడే అవకాశం ఉంది. దక్షిణ కర్ణాటకలో సెప్టెంబర్ 10, 11 తేదీల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు, గరిష్ఠంగా 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. సెప్టెంబర్ 12 నుంచి 14 మధ్య దక్షిణ కర్ణాటకలోనూ వర్షాల విస్తృతి పెరగొచ్చని ఐఎండీ తెలిపింది. ప్రస్తుతం దేశంలోని వాతావరణ పరిస్థితులు ఒకే విధంగా లేవు. ఉత్తర, తూర్పు, ఈశాన్య ప్రాంతాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలకు అవకాశం ఉండగా, దక్షిణ ద్వీపకల్పంలో మాత్రం వర్షాలు ప్రాంతాల వారీగా మారుతున్నాయి. అందుకే వర్షపాతం లోటు ఉన్న రాష్ట్రాల్లో ఒక్కసారిగా భారీ వర్షాలు కురిసినా మొత్తం లోటు వెంటనే పూడిపోదు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 45 శాతం లోటు ఇందుకు ఉదాహరణ. తెలంగాణలో రాబోయే రోజుల్లో వర్షాల విస్తృతి పెరిగే అవకాశం ఉన్నా, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఒకే స్థాయిలో వర్షాలు పడతాయని చెప్పలేం.

## వచ్చే ఏడాదే బుల్లెట్ రైలు పరుగులు..

భారత్ సొంతంగా అభివృద్ధి చేస్తున్న తొలి బుల్లెట్ రైలు త్వరలో పట్టాలెక్కనుంది. వచ్చే ఏడాది మే లేదా జూన్‌లో ఈ రైలు ట్రయల్ రన్స్ ప్రారంభమవుతాయని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. పరీక్షలు పూర్తైన రెండు నుంచి నాలుగు నెలల్లో వాణిజ్య సేవలు ప్రారంభించే అవకాశం ఉందన్నారు. వడోదరలో నిర్వహించిన 'నమో ఫర్ వికసిత్ భారత్' కార్యక్రమంలో మంత్రి ఈ వివరాలు వెల్లడించారు. దేశీయంగా తయారవుతున్న హైస్పీడ్ రైలు తొలి బాడీ ఫ్రేమ్ ఇటీవలే పూర్తయిందని చెప్పారు. ప్రస్తుతం దానిపై స్క్వీజ్ టెస్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "వచ్చే ఏడాది మే లేదా జూన్ నాటికి మన సొంత బుల్లెట్ రైలు ట్రయల్స్ కోసం పట్టాలపైకి వస్తుంది. రెండు నుంచి నాలుగు నెలల పరీక్షల తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రైలును ప్రారంభిస్తారు" అని వైష్ణవ్ చెప్పారు. ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు కారిడార్ పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. సూరత్-వాపి మార్గం ఈ ఏడాది డిసెంబరు నాటికి పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. ఈ రైలు అందుబాటులోకి వస్తే వడోదర నుంచి ముంబైకి ప్రయాణ సమయం కేవలం గంటన్నర మాత్రమే ఉంటుందని చెప్పారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా దేశీయ బుల్లెట్ రైలు ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రైల్వే రంగంలో ఆపరేటింగ్, రిజర్వేషన్ వ్యవస్థలతో పాటు నిర్మాణ విధానాలను ఆధునికీకరిస్తున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా 280 రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేసినట్లు వైష్ణవ్ తెలిపారు. కొత్తగా 36 వేల కిలోమీటర్ల రైల్వే ట్రాక్‌లు వేశామని చెప్పారు. వందే భారత్ సాంకేతికతతో కార్గో రైళ్లను కూడా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. చినాబ్ వంతెన, మిజోరాంను జాతీయ రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానించే ప్రాజెక్టు వంటి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తయ్యాయని తెలిపారు. కొవిడ్ సవాళ్లు ఉన్నప్పటికీ రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి వేగం పెరిగిందన్నారు.

## వాయు కాలుష్యంపై కేంద్రం సర్వే..

దేశవ్యాప్తంగా తీవ్ర వాయు కాలుష్యంతో సతమతమవుతున్న ఢిల్లీ, కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన 'స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ 2026' ర్యాంకుల్లో ఆసక్తికరమైన ఫలితాన్ని సాధించింది. 10 లక్షలకు పైగా జనాభా ఉన్న నగరాల కేటగిరీలో ఢిల్లీ 21వ స్థానంలో నిలిచింది. తీవ్ర శీతాకాలపు పొగమంచు, విషపూరిత గాలి ఉన్నప్పటికీ.. బెంగళూరు (32వ ర్యాంక్), శ్రీనగర్ (26వ ర్యాంక్) వంటి నగరాలను ఢిల్లీ వెనక్కి నెట్టడం గమనార్హం. అయితే, ఈ ర్యాంకులు నగరాల్లోని గాలి నాణ్యతకు ప్రతిబింబం కాదు. కాలుష్య నియంత్రణకు నగరాలు తీసుకుంటున్న చర్యల ఆధారంగానే ఈ సర్వేను నిర్వహించారు. ఈ కేటగిరీలో 198 పాయింట్లతో లక్నో అగ్రస్థానంలో నిలవగా, ఇండోర్ రెండో స్థానంలో, జబల్‌పూర్ (195 పాయింట్లు) మూడో స్థానంలో నిలిచాయి. ఢిల్లీ 172 పాయింట్లతో విశాఖపట్నంతో కలిసి 21వ స్థానాన్ని పంచుకుంది. గతేడాది 32వ స్థానంతో పోలిస్తే ఢిల్లీ తన ర్యాంకును మెరుగుపరుచుకోవడం విశేషం. ఇతర ప్రధాన నగరాలైన హైదరాబాద్ 19వ స్థానంలో, పాట్నా 16, ముంబై 28, చెన్నై 35, కోల్‌కతా 38వ స్థానాల్లో నిలిచాయి. జాతీయ స్వచ్ఛమైన గాలి కార్యక్రమం కింద కేంద్రం ఈ సర్వేను నిర్వహిస్తోంది. కేవలం గాలి నాణ్యత స్థాయిలను కాకుండా, కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను ఈ సర్వే మదింపు చేస్తుంది. రోడ్ల పై దుమ్ము నిర్వహణ, ఘన వ్యర్థాల తొలగింపు, వాహన, పారిశ్రామిక ఉద్గారాల తగ్గింపు, నిర్మాణ వ్యర్థాల నిర్వహణ, ప్రజల్లో అవగాహన వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. అందువల్ల, గాలి నాణ్యత తక్కువగా ఉన్న నగరం సైతం.. నియంత్రణ చర్యలను బలంగా అమలు చేస్తే మెరుగైన ర్యాంకు సాధించే అవకాశం ఉంటుంది. ఢిల్లీ విషయంలో ఇదే జరిగింది.


**ఢిల్లీలో వాస్తవ పరిస్థితి**


ర్యాంకు మెరుగైనప్పటికీ, ఢిల్లీలో కాలుష్య స్థాయిలు ప్రమాదకరంగానే ఉన్నాయి. 2025లో పీఎం10 కణాలు జాతీయ సగటు (60 స్త్ర/ఎట) కంటే చాలా ఎక్కువగా 198 స్త్ర/ఎటగా నమోదయ్యాయి. అలాగే పీఎం2.5 కణాలు కూడా నిర్దేశిత పరిమితి (40 స్త్ర/ఎట) కంటే రెట్టింపునకు పైగా 97 స్త్ర/ఎటగా రికార్డయ్యాయి. 2026 జనవరిలో గాలి నాణ్యత అత్యంత ప్రమాదకర స్థాయికి పడిపోవడంతో గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ స్టేజ్ ×ఎ ఆంక్షలను కూడా విధించారు. మొత్తం 130 నగరాల్లో ఈ సర్వే నిర్వహించగా, 3-10 లక్షల జనాభా కేటగిరీలో రవుర్కెలా, 3 లక్షల లోపు జనాభా కేటగిరీలో కళింగ నగర్ ప్రథమ స్థానాల్లో నిలిచాయి.

# రెండోరోజూ అదే వేఢీ'

-మొదటిపేజీ తరువాయి

సాగగా, కాంగ్రెస్ చేపట్టిన ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసం ముట్టడి కార్యక్రమం, కేసీఆర్‌ను ఉద్దేశించి ఆ పార్టీ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన వ్యాఖ్యలు తాజా ఉద్రిక్తతకు, వివాదానికి దారి తీశాయి. మరోవైపు మహిళా పోలీసులపై బీఆర్ఎస్ సభ్యుల దురుసు ప్రవర్తనపై కాంగ్రెస్ మహిళా ఎమ్మెల్యేలు తెలంగాణ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఇక అసెంబ్లీ లాబీల్లోనూ ఇదే అంశం నడిచింది.



### ఎమ్మెల్యేలతో మంతనాలు

ఉదయం అసెంబ్లీకి రాగానే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి స్పీకర్ చాంబర్‌కు వెళ్లి ఆయన్ను పరామర్శించారు. ప్రభుత్వం పక్షాన అండగా ఉంటామని, బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి ఓదార్చారు. ఆ తర్వాత రేవంత్‌రెడ్డి తన చాంబర్‌లో రాష్ట్ర మంత్రులతో పలు దఫాలు సమావేశమయ్యారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌రెడ్డిల విషయంలో అసెంబ్లీ వేదికగా ఏం చేయాలన్న దానిపై అసెంబ్లీ కార్యదర్శి రెండ్ల తిరుపతితో చర్చించారు. ప్రభుత్వం తరపున ప్రవేశపెట్టే తీర్మానం ఎలా ఉండాలి? భవిష్యత్తులో న్యాయ వివాదాలు రాకుండా ఎలాంటి నిర్ణయం తీసుకోవాలనే విషయాలపై మాట్లాడిన సీఎం.. ఇద్దరిపై చర్యలు తీసుకోవాలని శాసనమండలిని కోరుతూ శాసనసభలో మంత్రి దామోదర రాజనర్సింహతో తీర్మానం ప్రతిపాదింపజేసి, ఆమోదింపజేయాలని నిర్ణయించారు. మరోవైపు బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు కూడా పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశమై చర్చించారు. కాంగ్రెస్ ముట్టడి కార్యక్రమాన్ని ధీటుగా ఎదుర్కోవాలని, ఎమ్మెల్సీలు మాత్రం సభలోనే ఉండాలని నిర్ణయించారు. తాతా మధు, నవీన్‌రెడ్డిల సస్పెన్షన్ నేపథ్యంలో నిరసనలు, ధర్నాతో బీఆర్ఎస్ నేతలు వాతావరణాన్ని మరింత వేడెక్కించారు.

### 'అనుచిత వ్యాఖ్యలపై'చర్చ..సస్పెన్షన్ తీర్మానం

మంగళవారం మధ్యాహ్నం సభ ప్రారంభమైన తర్వాత ప్యానెల్ స్పీకర్ స్థానంలోకి వచ్చిన కడియం శ్రీహరి సోమవారం నాటి అనుచిత వ్యాఖ్యల వ్యవహారంపై చర్చను ప్రారంభించారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ప్రారంభించగా, పలువురు మహిళా ఎమ్మెల్యేలు, మంత్రులు మాట్లాడారు. ఆ తర్వాత మంత్రి దామోదర రాజనర్సింహ అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలపై చర్యకు విజ్ఞప్తి తీర్మానం ప్రవేశపెట్టారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడిన తర్వాత ఈ తీర్మానాన్ని సభ ఆమోదించి శాసనమండలికి పంపింది.

### స్పీకర్ మనస్తాపం..

తాతా మధు ఎపిసోడ్‌లో కాంగ్రెస్ పార్టీని ధీటుగా ఎదుర్కొనేందుకు బీఆర్ఎస్ ప్రయత్నించింది. అసెంబ్లీలో మాట్లాడిన హరీశ్‌రావు వీలున్నంత వరకు తమ పార్టీ ఎమ్మెల్సీలకు మద్దతుగా నిలిచే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగానే స్పీకర్ ప్రసాద్‌కుమార్ కొంత ఆవేశానికి లోనయ్యారు. హరీశ్‌రావును ఉద్దేశించి ఆగ్రహంగా వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యుల వైఖరి, హరీశ్‌రావు వ్యాఖ్యలకు స్పీకర్ మనస్తాపం చెందారు. ఉదయం సభను కొంతసేపు వాయిదా వేసిన అనంతరం చాలాసేపు ఆయన తన చాంబర్‌లోనే ఉన్నారు. సీఎం, డిప్యూటీ సీఎంలతో పాటు అసెంబ్లీ కార్యదర్శితో మాట్లాడారు. విలేకరులతో ఇష్టాగోష్టిలో తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఆ తర్వాత సభ లోపలికి వెళ్లిన ఆయన మనస్తాపం కారణంగా కొద్దిసేపు మాత్రమే సభా కార్యకలాపాలు నిర్వహించి, ప్యానల్ స్పీకర్ కడియం శ్రీహరికి సభాధ్యక్షత బాధ్యతను అప్పగించి వెళ్లిపోయారు.

### మహిళా కమిషన్‌కు ఫిర్యాదు

సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరుపై..కాంగ్రెస్ మహిళా ఎమ్మెల్యేలు, ఆ పార్టీ నేతలు మంగళవారం రాష్ట్ర మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యేలు ఉత్తమ్ పద్మావతి, మట్టా రాగమయి, పరి?ణకారెడ్డి, యశస్వినిరెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మహిళా నేతలు కల్వ సుజాత, గుండు సుధారాణి, ఇందిరా శోభన్‌లు మహిళా కమిషన్‌ను కలిశారు. మహిళా పోలీసుల పట్ల దురుసుగా వ్యవహరించారని, వారి ముందే అర్ధనగ్న ప్రదర్శన చేశారని, అనుచితంగా వ్యవహరించారంటూ కమిషన్ కార్యదర్శి, సభ్యులకు ఫిర్యాదును అందజేశారు.

### తగ్గని బీఆర్ఎస్

**-- అసెంబ్లీ లోపలా, బయటా ఆందోళనలు**
**-- నల్ల బ్యాడ్జీలతో సమావేశాలకు హాజరు**
**-- కాంగ్రెస్ చేపట్టిన కేసీఆర్ ఎర్రవల్లి నివాసం ముట్టడి కార్యక్రమంపై మండిపాటు**
**-- తాతా మధు, నవీన్‌రెడ్డి సస్పెన్షన్‌పై నిరసన, ధర్నా**

ప్రదాన ప్రతిపక్షం బీఆర్ఎస్ అసెంబ్లీ లోపలా, బయట అధికార కాంగ్రెస్ పార్టీపై యుద్ధం కొనసాగించింది. మంగళవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్ల బ్యాడ్జీలు ధరించి సమావేశాలకు హాజరయ్యారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన చర్చల్లో ప్రతిష్టంభన నెలకొనడంతో స్పీకర్ సభకు విరామం ప్రకటించారు. ఈ నేపథ్యంలో శాసనసభ లాబీల్లోని బీఆర్ఎస్ శాసనసభా పక్ష కార్యాలయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ పార్టీ ఎమ్మెల్యేలతో భేటీ అయ్యారు. సభ లోపలా బయటా కాంగ్రెస్ అనుసరిస్తున్న ఎత్తుగడలపై చర్చించారు. ఎర్రవల్లిలో పార్టీ అధినేత కేసీఆర్ ఇంటి ముట్టడికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వెళ్తున్నట్లు అందిన సమాచారంపై చర్చించారు. వారికి పోలీసులు సహకరిస్తున్నారని తెలియడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా ఎర్రవల్లికి వెళ్లాలని నిర్ణయించారు. అయితే పార్టీ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్ రెడ్డిని సస్పెండ్ చేస్తారనే వార్తల నేపథ్యంలో ఎమ్మెల్సీలు మాత్రం సభలోనే ఉండాలని నిర్ణయించారు.

### బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల మధ్య తోపులాట

ఎర్రవల్లిలో కేసీఆర్‌కు సంఘీభావం తెలిపేందుకు కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. అయితే రాజీవ్ రహదారి మీదుగా ఎర్రవల్లికి వెళ్లే క్రమంలో నగర శివారులోని బొల్లారం, హకీంపేట వద్ద పోలీసులు వారిని అడ్డుకున్నారు. పోలీసుల తీరుపై నిరసన తెలుపుతూ తమ వాహనాల నుంచి దిగిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాలి నడకన ఎర్రవల్లికి బయలుదేరారు. అయితే హరీశ్‌రావుతో పాటు కొందరు ఎమ్మెల్యేలను పోలీసులు అదుపులోకి తీసుకుని జవహర్‌నగర్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. రోడ్డుపై బైఠాయించిన నిరసన తెలిపిన కేటీఆర్‌తో పాటు మరికొందరు ఎమ్మెల్యేలను బోయిన్‌పల్లి పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారు. పార్టీ ఎమ్మెల్యేల అరెస్టు వార్తను తెలుసుకున్న బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున జవహర్‌నగర్, బోయిన్‌పల్లి పోలీసు స్టేషన్లకు చేరుకోవడంతో ఉద్రిక్తత తలెత్తింది. బోయినపల్లి పోలీసు స్టేషన్ వద్ద బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణులు పరస్పరం తోపులాటకు, దాడికి దిగాయి. సాయంత్రం ఐదు గంటల వరకు నేతలను పోలీసు స్టేషన్‌లోనే నిర్బంధించిన పోలీసులు ఆ తర్వాత వదిలి పెట్టారు. పోలీసు నిర్బంధం నుంచి విడుదలైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సాయంత్రం తిరిగి అసెంబ్లీకి చేరుకున్నారు.

### నిరసనలు..ధర్నా

తమ పార్టీ మహిళా ఎమ్మెల్యేల పట్ల అసెంబ్లీ బయట పోలీసులు దురుసుగా వ్యవహరించారని, ఈ ఘటనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ మంగళవారం శాసనసభలో వాయిదా తీర్మానం ఇచ్చింది. మరోవైపు తమ పార్టీ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్ రెడ్డిని అరెస్టు చేయడంపై మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నినాదాలు చేస్తూ నిరసన తెలపడంతో సమావేశాలకు అంతరాయం కలిగింది. తర్వాత సాయంత్రం మధు, నవీన్‌కుమార్ రెడ్డిని సస్పెండ్ చేయడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన తెలిపారు. మండలి చైర్మన్ చాంబర్ ఎదుట ఆందోళనకు దిగారు. ప్రతిపక్ష నేత మధుసూదనాచారి నేతృత్వంలో జరిగిన నిరసనలో ఏకపక్షంగా సస్పెన్షన్ విధించి సభను వాయిదా వేసుకుని వెళ్లారని విమర్శించారు. సస్పెన్షన్‌కు సంబంధించిన శాసనసభ తీర్మానం కాపీని తమకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చర్చ లేకుండా ఎమ్మెల్సీల సస్పెన్షన్‌కు నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు కొద్దిసేపు గాంధీ విగ్రహం వద్ద నినాదాలు చేస్తూ.. ధర్నా నిర్వహించారు. ఆ తరువాత వారిని పోలీసులు అక్కడ నుంచి పంపించేశారు. మీడియా పాయింట్‌లో తాతా మధు మాట్లాడుతుండగా అసెంబ్లీ మార్షల్స్ ఆయనను అడ్డుకున్నారు. మధు, నవీన్‌కుమార్‌రెడ్డిని బలవంతంగా అక్కడి నుంచి తీసుకెళ్లడంతో బీఆర్ఎస్ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు కేసీఆర్‌ను ఉద్దేశించి షాద్‌నగర్ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ నేతలు మండిపడ్డారు.

## తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డి సస్పెండ్

-మొదటిపేజీ తరువాయి

అసెంబ్లీ ఆమోదం తెలిపింది. వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తీర్మానం ప్రతిపాదించారు. స్పీకర్‌పై తాతా మధు, నవీన్‌కుమార్ రెడ్డి దూషణలను సభ తీవ్రంగా ఖండిస్తోందని, సభా మర్యాదలకు విరుద్ధమైన వ్యాఖ్యలపై నిరసన తెలుపుతోందని, మహిళల ఎదుట అసభ్యకరంగా ప్రవర్తించడాన్ని ఖండిస్తోందని సభ తెలిపింది.

బీఆర్ఎస్ సభ్యుల అనుచిత ప్రవర్తలను ఆ పార్టీ అధినేత కేసీఆర్ బాధ్యత తీసుకోవాలని, శాసనసభాపతికి కేసీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని, నిబంధనలకు అనుగుణంగా మండలి ఛైర్మన్ చర్యలు తీసుకోవాలని శాసనసభ తీర్మానం చేసింది. రాజ్యాంగపరమైన అత్యున్నత పదవిలో ఉండి కూడా అవమానం ఎదుర్కోవాల్సి రావటం బాధాకరమని దామోదర రాజనర్సింహ వ్యాఖ్యానించారు. ఇద్దరు మండలి సభ్యులపైనా క్రమశిక్షణా చర్యలకు సిఫార్సు చేస్తూ తీర్మానించారు.

### సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్

మండలిలో ఇద్దరు ఎమ్మెల్సీల సస్పెన్షప్?ను బీఆర్?ఎస్ సభ్యులు ఖండించారు. ఇద్దరు ఎమ్మెల్సీలను చట్ట విరుద్ధంగా సస్పెండ్ చేశారని శాసనమండలి ఆవరణలో బైఠాయించారు. తాతా మధు, నవీన్‌కుమార్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

### తాతా మధు మాట్లాడకుండా అడ్డుకున్న మార్షల్స్

తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డి సస్పెన్షన్ అనంతరం ప్రాంగణంలో గందరగోళం నెలకొంది. మీడియా పాయింట్‌లో తాతా మధు మాట్లాడుతుండగా మార్షల్స్ అడ్డుకున్నారు. సస్పెన్షన్ వేటు పడినందున ప్రాంగణంలో మాట్లాడవద్దని అధికారులు తెలిపారు. తాతా మధును అదుపులోకి తీసుకుని వ్యానులో తరలించారు. అనంతరం భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు బీఆర్?ఎస్?ఎల్పీలో ఆ పార్టీ సభ్యులు సమావేశమయ్యారు.


## ఏఐఐబీ సహకారంతో స్కూళ్లకు మహర్దశ

-మొదటిపేజీ తరువాయి

మరో రూ.489.93 కోట్లను ఆసియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ రుణంగా సమకూర్చనుంది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి నిర్మాణ ప్రక్రియను వేగంగా చేపట్టాలని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు, తెలంగాణ విద్య, సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఎండీని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నెలలోనే నిర్మాణ పనులకు టెండర్లు పిలవనున్నట్లు టీజీఈడబ్ల్యూఐడీసీ ఎండీ గణపతిరెడ్డి తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 100 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గత ఫిబ్రవరిలో నిర్ణయించారు. ఇప్పటికే ఇబ్రహీంపట్నం, అచ్చంపేట నియోజకవర్గాల్లో రెండేసి చొప్పున, గజ్వేల్‌లో ఒక టీపీఎస్‌కు అనుమతులు లభించాయి. ఇబ్రహీంపట్నం పరిధిలోని ఆరుట్ల టీపీఎస్ ఇప్పటికే ప్రారంభమైంది. మిగిలిన పాఠశాలల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. తాజాగా ప్రతిపాదించిన 95 పాఠశాలల్లో 73కి ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో.. ఇప్పటివరకు మంజూరైన టీపీఎస్‌ల సంఖ్య 78కు చేరింది. మిగిలిన పాఠశాలలపై కూడా త్వరలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు భిన్నంగా టీపీఎస్‌లు సెమీ రెసిడెన్షియల్ విధానంలో పనిచేయనున్నాయి. ఇప్పటికే ఉన్న ప్రభుత్వ పాఠశాలలను కూడా అవసరమైన మౌలిక వసతులతో టీపీఎస్‌లుగా తీర్చిదిద్దనున్నారు. సాధారణంగా కనీసం రెండు నుంచి మూడు ఎకరాల స్థలం ఉన్న పాఠశాలలను ఎంపిక చేసి.. వాటి పరిధిలోని సమీపంలోని మరో రెండు, మూడు పాఠశాలలను విలీనం చేసే విధానాన్ని అనుసరించనున్నారు. అవకాశం ఉన్న ప్రాంతాల్లో సమీపంలోని జూనియర్ కళాశాలలను కూడా ఈ సముదాయాల్లోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది.టీపీఎస్‌లలో విద్యార్థులకు తరగతి గదులతో పాటు క్రీడా మైదానాలు, బాస్కెట్‌బాల్, వాలీబాల్ కోర్టులు, గ్రంథాలయాలు, కంప్యూటర్–సైన్స్ ల్యాబ్‌లు, ప్రీప్రైమరీ విద్యార్థుల కోసం ప్రత్యేక ఆట స్థలాలు వంటి సౌకర్యాలు కల్పించనున్నారు. ప్రీప్రైమరీ నుంచి పదో తరగతి లేదా ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన విద్యను ఒకే క్యాంపస్‌లో అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. పాఠశాలల విలీనం ద్వారా ఒక్కో టీపీఎస్‌లో విద్యార్థుల సంఖ్య కనీసం 1000 నుంచి 1500 వరకు ఉండేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఒకే ప్రాంగణంలో చదవడం ద్వారా మెరుగైన విద్యా వాతావరణం ఏర్పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అదే సమయంలో ఉపాధ్యాయుల సంఖ్య పెరగడం, వనరులను సమర్థంగా వినియోగించడం వంటి ప్రయోజనాలు కూడా ఉంటాయని అధికారులు చెబుతున్నారు.సాధారణ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందుతున్న నేపథ్యంలో.. టీపీఎస్‌లలో సాయంత్రం కూడా అల్పాహారం అందించే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తోంది. విద్యతో పాటు క్రీడలు, సాంకేతిక నైపుణ్యాలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచడమే టీపీఎస్‌ల ప్రధాన ఉద్దేశమని అధికారులు చెబుతున్నారు.

## స్పీకర్ చర్యలు తీసుకుంటారు కదా?

-మొదటిపేజీ తరువాయి




సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. చీఫ్ మార్షల్ పోలీసులకు సూచనలు చేశారు

సభను సజావుగా నడిపించే బాధ్యత స్పీకర్‌పై ఉంటుందని ఏజీ వాదించారు. ప్లకార్డులు, రాతలతో కూడిన నల్ల టీషర్టులతో శాసనసభలోకి ప్రవేశం లేదన్నారు. స్పీకర్ ఆదేశాలతో చీఫ్ మార్షల్ పోలీసులకు సూచనలు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. విధి నిర్వహణలో భాగంగా పోలీసులు ఎమ్మెల్యేలను అడ్డుకున్నారన్నారు. అసెంబ్లీ పరిసరాల్లో ర్యాలీలు, నిరసనలపై నిషేధం విధిస్తూ హైదరాబాద్ సీపీ ఆదేశాలు కూడా అమల్లో ఉన్నాయని ఏజీ వాదించారు. నల్ల టీషర్టులతో అసెంబ్లీలోకి వెళ్లేందుకు ప్రయత్నించిన ఎమ్మెల్యేలను శాంతిభద్రతల పర్యవేక్షణలో భాగంగా పోలీసులు అడ్డుకున్నారని ఏజీ వాదనలు వినిపించారు.

### మహిళా పోలీసులతో అనుచితంగా ప్రవర్తించారు

విధి నిర్వహణలో ఉన్న మహిళా పోలీసులతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అనుచితంగా ప్రవర్తించారని న్యాయస్థానం దృష్టికి ఏజీ తీసుకొచ్చారు. ఇతర పోలీసు అధికారులను కూడా దూషించారని ఏజీ తెలిపారు. నల్ల టీషర్టులు ధరించి ప్రజల్లో భయానక వాతావరణం సృష్టించేలా ఎమ్మెల్యేలు ప్రవర్తించారని ఏజీ కోర్టుకు తెలిపారు. ఎమ్మెల్యేలతో దురుసుగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలన్న కోర్టు ఉత్తర్వులను సవరించాలని ఏజీ కోరారు.

### స్పీకర్ చర్యలు తీసుకుంటారు కదా?

అయితే ఈ వాదనలపై స్పందించిన ధర్మాసనం, శాసనసభ నియమావళిని ఉల్లంఘిస్తే స్పీకర్ చర్యలు తీసుకుంటారు కదా అని ఏజీని ప్రశ్నించింది. పోలీసులు ఇద్దరు మహిళా ఎమ్మెల్యేల పట్ల ఎందుకు అనుచితంగా ప్రవర్తించారని హైకోర్టు ప్రశ్నించింది. పోలీసులు ఎవరితోనూ అలా ప్రవర్తించలేదని, మహిళా ఎమ్మెల్యేలను లోపలికి వెళ్లకుండా అడ్డుకోలేదని ఏజీ వాదించారు. నియమావళిలోని విషయాలను శాసనసభ్యులకు ఘటన కంటే ముందే తెలియజేశారా అని హైకోర్టు ప్రశ్నించగా, సాధారణంగా అమల్లో ఉండే నిబంధనలేనని ఏజీ తెలిపారు.

### తెలంగాణ భవన్‌కు ఎందుకు తీసుకెళ్లారు

సభ్యులను అసెంబ్లీలోకి ప్రవేశించకుండా అడ్డుకునే అధికారం పోలీసులకు లేదని బీఆర్ఎస్ తరఫు న్యాయవాది వాదించారు. చీఫ్ మార్షల్?కు స్పీకర్ ఆదేశాలున్నట్లు ఎలాంటి లేఖలు ప్రభుత్వం సమర్పించలేదన్నారు. ఎమ్మెల్యేలు ఏదైనా నిబంధనలు ఉల్లంఘిస్తే స్పీకర్ చర్యలు తీసుకుంటారు కానీ పోలీసులు కాదని బీఆర్ఎస్ న్యాయవాది వాదించారు. నిన్న పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్?లో పేర్కొన్న అంశాలనే ప్రభుత్వం కౌంటర్?గా దాఖలు చేసిందన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నారని, భావిస్తే సదరు ఎమ్మెల్యేలను స్పీకర్ దగ్గరికి తీసుకెళ్లకుండా, అరెస్ట్ చేసి తెలంగాణ భవన్?కు ఎందుకు తీసుకెళ్లారని వాదించారు. సోమవారం నాటి కోర్టు ఉత్తర్వుల్లో ఎలాంటి మార్పులు చేయాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తరఫు న్యాయవాది వాదించారు. ఇరువైపులా వాదనలు ముగియడంతో కోర్టు తీర్పును రిజర్వు చేసింది.

# కమలంలో కనిపించని అగ్రెసివ్ అప్రోచ్



**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయ రంగంలో భారతీయ జనతా పార్టీ ఒక ప్రత్యేకమైన సవాలును, అదే సమయంలో అపారమైన అవకాశాన్ని ఎదుర్కొంటోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బలమైన ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు కావాల్సిన సానుకూల పరిస్థితులు ఉన్నప్పటికీ, ఆ అవకాశాలను ప్రత్యక్ష రాజకీయ ప్రయోజనాలుగా మలచుకోవడంలో బీజేపీ పూర్తి స్థాయిలో సఫలీకృతం కాలేకపోతోంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీ స్థానాలను గెలుచుకుని, 35 శాతం మేర ఓటు షేర్‌ను సాధించి తన ప్రాభవాన్ని చాటుకున్నప్పటికీ, ఆ ఊపును క్షేత్రస్థాయి స్థానిక సంస్థల ఎన్నికలు మరియు నియోజకవర్గ స్థాయిలో నిలబెట్టుకోవడంలో పార్టీ కొంత తడబడుతోంది.ప్రస్తుతం తెలంగాణ బీజేపీలో వ్యక్తమవుతున్న అతిపెద్ద లోపం బలమైన నిలకడైన నాయకత్వం . ఉత్తర తెలంగాణలో పార్టీకి గట్టి పట్టు ఉన్నప్పటికీ, తెలంగాణ వ్యాప్తంగా ఓటర్లను ఆకర్షించగల, సర్వామోదయోగ్యమైన అగ్రనేత కొరత స్పష్టంగా కనిపిస్తోంది. తరచూ మారుతున్న వ్యూహాలు, నాయకత్వ మార్పులు, అంతర్గత విబేధాలు క్యాడర్‌లో గందరగోళాన్ని నింపుతున్నాయి. ప్రజల సమస్యలపై నిలకడగా పోరాటం చేస్తూ, ప్రతీ నియోజకవర్గంలో పార్టీని నడిపించే ఒక పవర్‌ఫుల్ ఫేస్ లేకపోవడం పార్టీ విస్తరణకు ప్రధాన ప్రతిబంధకంగా మారిందిపాక్షికంగా బిఆర్ఎస్ వైఖరి పట్ల సానుభూతి, మెత్తటి వైఖరి అవలంబిస్తుందనే ప్రచారం కూడా బీజేపీకి రాజకీయంగా నష్టం చేకూరుస్తోంది. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనపై కోపంతో ఉన్న ఓటర్లు లేదా కాంగ్రెస్ పాలనపై అసంతృప్తి చెందుతున్న ప్రజలు ప్రత్యామ్నాయంగా బీజేపీ వైపు చూడాలంటే.. బీజేపీ స్పష్టమైన ప్రతిపక్ష పాత్రను పోషించాల్సి ఉంటుంది. బిఆర్ఎస్ గ్రాఫ్ పడిపోతున్న ప్రతిసారీ ఆ పార్టీ స్థానాన్ని ఆక్రమించడంలో వెనకబడితే, ఆ ఓటు బ్యాంక్ మొత్తం తిరిగి కాంగ్రెస్ వైపునకో లేదా స్వతంత్రుల వైపునకో మరలే ప్రమాదం ఉంది.భవిష్యత్తులో బీజేపీ అధికార పీఠానికి చేరువ కావాలంటే, బిఆర్ఎస్ సాంప్రదాయక ఓటు బ్యాంకును కైవసం చేసుకోవడమే ఏకైక మార్గం. ఒకప్పుడు బిఆర్ఎస్‌కు అండగా నిలిచిన గ్రామీణ, వెనుకబడిన వర్గాలు, తటస్థ ఓటర్లను తనవైపు తిప్పుకునేందుకు పక్కా ప్రణాళిక అవసరం. బిఆర్ఎస్ నాయకత్వం రెస్ట్ మోడ్‌లో ఉందనే భావన ప్రజల్లో ఉన్నప్పుడు, ఆ ఖాళీని బీజేపీ తన నిరంతర ప్రజా ఉద్యమాల ద్వారా భర్తీ చేయాలి. కేవలం హిందూత్వ ఎజెండా లేదా పార్లమెంట్ ఎన్నికల నాటి ఇమేజ్‌పైనే ఆధారపడకుండా, స్థానిక సమస్యలపై పోరాటం చేయాల్సి ఉంటుంది. అయితే ఈ మార్గం అనుకున్నంత సులువు కాదు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ కాంగ్రెస్ తన సంక్షేమ పథకాలు, క్షేత్రస్థాయి యంత్రంగంతో బలంగా నిలబడింది. బిఆర్ఎస్ ఓటు బ్యాంకును ఆకర్షించడంలో కాంగ్రెస్ సైతం తన మార్క్ చూపుతోంది. ఈ త్రికోణ పోటీలో బీజేపీ తన ప్రత్యర్థి కేవలం కాంగ్రెస్ మాత్రమేనని చాటిచెబుతూ, బిఆర్ఎస్ మిగిల్చిన రాజకీయ శూన్యాన్ని భర్తీ చేయడానికి సమగ్రమైన సంస్థాగత నిర్మాణం చేపడితే తప్ప అనుకున్న లక్ష్యం సాధ్యం కాదు.రాబోయే రెండేళ్ల సమయం తెలంగాణ బీజేపీకి అత్యంత కీలకమైనది. పార్లమెంటరీ నియోజకవర్గాల పరిధి దాటి, గల్లీ స్థాయి వరకు కమిటీలను బలోపేతం చేసుకోవడం, ఇతర పార్టీల నుంచి సీనియర్ నేతలను ఆకర్షించడం మరియు ఓటర్లలో నమ్మకాన్ని కలిగించేలా ఏకీకృత నాయకత్వాన్ని తీసుకురావడం తక్షణ అవసరం. వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ, సానుభూతి రాజకీయాలను పక్కనబెట్టి అగ్రెసివ్ అప్రోచ్‌తో ముందుకు వెళ్తేనే తెలంగాణలో కమలం వికసించే అవకాశాలు మెరుగవుతాయి

## మట్టి గణపతిని ప్రతిష్ఠిద్దాం..పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి







**రాజేంద్రనగర్,సెప్టెంబర్08(సూర్యరేఖ)** సెప్టెంబర్ 14న ప్రారంభం కానున్న వినాయక చవితి వేడుకలలో ప్రతి ఒక్కరు పర్యావరణ (మట్టి) గణపతులనే ప్రతిష్టించి పూజలు చేయాలని జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి కోరారు.జోనల్ కార్యాలయం ఆవరణలో ఉన్న అత్తాపూర్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డితో కలిసి మంగళవారం సిబ్బందికి ఆయన జీహెచ్ఎంసీ తరపున పర్యావరణ గణపతులను (మట్టి )పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సోలిపేట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...పర్యావరణానికి హాని చేయని మట్టి విగ్రహాలను పూజించాలని కోరారు.వాతావరణ,జల కాలుష్యాల నుంచి పర్యావరణాన్ని కాపాడాలంటే పర్యావరణ గణపతులు(మట్టి)గణపతులనే ప్రతిష్టించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.మట్టి గణపతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జీహెచ్ఎంసీ గ్రేటర్ వ్యాప్తంగా అన్ని డివిజన్లలో పర్యావరణ గణపతులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.నిమజ్జన ఏర్పాట్లను కూడా పకడ్బందీగా చేయనున్నట్లు తెలిపారు.డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి మాట్లాడుతూ...అత్తాపూర్ సర్కిల్ లో 2,500మట్టి గణపతులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.వార్డు కార్యాలయం, సర్కిల్ కార్యాలయాల వద్ద పర్యావరణ గణపతులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్కరు పర్యావరణ గణపతులను పూజించాలన్నారు.ఈ కార్యక్రమంలో సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ కు చెందిన తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కోటిన్నర రూపాయల విలువైన 12 కిలోల హాషిష్ ఆయిల్ స్వాధీనం

**ముగ్గురు పెడ్లర్లు అరెస్టు**

**హైదరాబాద్** నాలుగో సారి హాషిష్ ఆయిల్ ట్రాన్స్ పోర్ట్ ని బట్టబయలు చేసామని మల్కాజ్ గిరి పోలీసు కమిషనర్ సుమతి అన్నారు. డ్రై గంజాను ట్రాన్స్ పోర్టు చేయటం కష్టం అవుతుందని, హాషిష్ ఆయిల్ ట్రాన్స్ పోర్ట్ చేస్తున్నారు. కోటిన్నర రూపాయల విలువైన 12 కిలోల హాషిష్ ఆయిల్ పట్టుకున్నాం. కుషాయిగూడ లో ఈ ముఠాను పట్టుకున్నామని అన్నారు. ముగ్గురు పెడ్లర్లు పట్టుకున్నాం, ఇద్దరు సప్లయర్ లు పరారీలో ఉన్నారు. పరారీలో ఉన్న సప్లయర్ విజయ్ కీలకం.. నాలుగు నగరాలకు హాషిష్ ఆయిల్ సరఫరా చేస్తున్నారు . విజయ్ ను పట్టుకుంటే మొత్తం నెట్వర్క్ వెలుగులోకి , ఆర్గనైజ్డ్ గా ట్రాన్స్పోర్ట్ చేస్తున్నారు. ఒక్క గ్రాము హాషిష్ ఆయిల్ రెండు నుంచి మూడు వేలకు అమ్ముతున్నారు. ఒక్కసారి ఒక్క గ్రాము తీసుకుంటే వారం రోజుల పాటు ఆ మత్తు ఉంటుంది. ఈ ఏడాది ఇప్పటి వరకు 77 కేసులు నమోదు చేసి, 107 మందిని అరెస్టు చేశాం. ఈ ఏడాది ఐదు కోట్ల రూపాయల విలువైన హాషిష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నామని అన్నారు.

## ఆర్మీ అయుధాల చోరీ కేసు దర్యాప్తు ముమ్మరం

**హైదరాబాద్** ఆర్మీ ఆయుధాల చోరీ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది . అనుమానితుల ఎలిమినేషన్ ప్రాసెస్ స్టార్ట్ చేశామని మల్కాజ్ గిరి పోలీసు కమిషనర్ సుమతి వెల్లడించారు. ఒక క్రమపద్ధతిలో దర్యాప్తు చేస్తున్నాం,. అన్ని ఏజెన్సీలతో కలిసి పని చేస్తున్నాం. త్వరలోనే కేసు మిస్టరీని చేధిస్తాం. కేసు ఇన్వెస్టిగేషన్ ఇంకా కొనసాగుతుందని అన్నారు.

## అబద్ధాలు, మోసలతోనే కాంగ్రేస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన

**సికింద్రాబాద్.** అబద్ధాలు, మోసలతోనే కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన సాగిందని బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు ఆరోపించారు.బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు నేడు సికింద్రాబాద్ బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్లు సామల హేమ, రాసురి సునీత, ఆకుల రూప మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, 420హామీలు, 6గ్యారంటీలు చెప్పి ఒక్క హామీని గానీ, గ్యారెంటీ ని గాని పూర్తి స్థాయిలో అమలు పరచిన పరిస్థితి లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. దానికి తోడు ప్రజా పాలన పేరుతో యూసీడీ మహిళా సంఘాలలోని మహిళలను అధికారులను ప్రభుత్వ పరంగా కాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి వాడుకుంటున్నారని తెలిపారు. వారి సభలు సమావేశాలకు తీసుకు వెళ్లడమే కాకుండా రానివారికి ప్రభుత్వ పథకాలు, లోన్స్ రాకుండా చేస్తామని బెదిరిస్తున్నట్లు పేర్కొన్నారు. బీ ఆర్ ఎస్ ప్రజల మధ్య ఉండి ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని వెల్లడించారు. ప్రభుత్వ మెడలు వంచడం ఖాయమని హెచ్చరించారు.

## కంటోన్మెంట్ సమస్యలపై బిఆర్ఎస్ వినతి పత్రం

**సికింద్రాబాద్..** వెయ్యి రోజులు కాంగ్రెస్ పాలన అభిమానం అయిన నేపథ్యంలో బిఆర్ఎస్ పిలుపుమేరకు కంటోన్మెంట్ బిఆర్ఎస్ నాయకుడు మన్నె కృషాంక్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ సీఈవో అరవింద్ కుమార్ ద్వివేదికి కంటోన్మెంట్ ప్రాంతంలో ఉన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. కంటోన్మెంట్ ప్రజావాణి కార్యక్రమం లేకపోవడంతో పాటు ఎన్నికలు కూడా జరిగే ఆరు సంవత్సరాలు గడుస్తున్న నేపథ్యంలో కంటోన్మెంట్ ప్రాంతంలో సమస్యలు ఎక్కడికక్కడే తిష్ట వేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కృషాంక్ అన్నారు.

## తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా మండల స్థాయి పోటీలు..



**మెదక్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్08(సూర్యరేఖ)** తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాపన్నపేటలో మండల స్థాయి చదవడం,రాయడం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ప్రాథమిక స్థాయి నుంచి కళాశాల స్థాయి వరకు విద్యార్థులకు వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించారు.మండల పరిధిలోని వివిధ పాఠశాలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరై పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సభాధ్యక్షులు మహేశ్వర్ మాట్లాడుతూ...తెలంగాణ యాసలో ఎంతో గొప్పతనం ఉందని,మన భాషను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు.ఇలాంటి పోటీల ద్వారా విద్యార్థుల్లో ప్రతిభతో పాటు భాషపై ఆసక్తి,ప్రేరణ పెరుగుతాయని పేర్కొన్నారు.పోటీలకు సమన్వయకర్తగా అంజాగౌడ్ వ్యవహరించారు.చదవడం పోటీలో పొడిచన్‌పల్లికి చెందిన సహస్ర,గాజులగూడెంకు చెందిన శ్రీవల్లి, ఎల్లాపూర్‌కు చెందిన అక్షిత,కొంపల్లికి చెందిన శ్రీహిత, కుర్తివాడకు చెందిన అరిద్య ప్రతిభ కనబరిచారు. రాయడం పోటీలో పొడిచన్‌పల్లికి చెందిన భావన, దౌలాపూర్‌కు చెందిన నిశాంత్,అరెపల్లికి చెందిన వైష్ణవి,ఎల్లాపూర్‌కు చెందిన మణివర్షిత్, శానాయిపల్లికి చెందిన కే.శ్రావ్య ప్రతిభ కనబరిచారు. వ్యాసరచన పోటీలో యూసుఫ్‌పేటకు చెందిన నేహా, పాపన్నపేటకు చెందిన వైష్ణవి,అన్నారానికి చెందిన సహస్ర ప్రతిభ చూపారు.కళాశాల విభాగం వ్యాస రచన పోటీలో ఆలేఖ్య ప్రథమ స్థానం,వైష్ణవి ద్వితీయ స్థానం, శిరీష తృతీయ స్థానం సాధించారు.పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు మెమెంటోలు,ప్రశంసాపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మంజీర విద్యాకళా వేదిక ప్రతినిధులు నవీన్‌కుమార్,సురేష్,శివ,కుర్తివాడ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, ఉపాధ్యాయులు నాగరాజు,బాలరాజు, పంతుల రాజు, భూషణం,రాజశేఖర్,ఎల్లం,రమేష్,సురేష్, సాయిసిరి, విశ్వనాథ్,యాదయ్య,అనిల్,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## బొల్లారంలో ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ అరెస్ట్..

బోయినపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలింపు..





**సికింద్రాబాద్,సెప్టెంబర్08(సూర్యరేఖ)** సికింద్రాబాద్ శాసనసభ్యులు,మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావుగౌడ్ ను బొల్లారంలో పోలీసులు అదుపులోకి తీసుకొని బోయినపల్లి పోలిస్ స్టేషన్ కు తరలించారు.అసెంబ్లీ నుంచి ఇతర ఎమ్మెల్యేలతో కలిసి ఎర్రవల్లికి బయలుదేరిన పద్మారావుగౌడ్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.తెలంగాణ స్వరాష్ట్రంలో కూడా పోలీసులు అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారని పద్మారావుగౌడ్ విమర్శించారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు.

## విద్యార్థుల క్రీడా ప్రతిభకు దాతల చేయూత.!

బజ్యాతండ పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ చేతుల మీదుగా స్పోర్ట్స్ డ్రెస్సుల పంపిణీ..

**కారేపల్లి,సెప్టెంబర్08(సూర్యరేఖ)** ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం భజ్యతండా గ్రామానికి చెందిన అజ్మీర రాజేష్--అశ్విని దంపతులు సమకూర్చిన స్పోర్ట్స్ డ్రెస్సులను బజ్యాతండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు,మండల విద్యాశాఖ అధికారి జయరాజ్ పంపిణీ చేశారు.విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు దాతలు అందించిన సహకారం అభినందనీయమని వారు పేర్కొన్నారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు సక్రు,మంగీలాల్, కాంప్లెక్స్ హెచ్ఎం, అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.



## బౌద్ధనగర్ లో ఎంవైఏ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ ఆగమన్ వేడుకలు..





**సికింద్రాబాద్,సెప్టెంబర్08(సూర్యరేఖ)** బౌద్ధనగర్ లో ఎంవైఏ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ ఆగమన్ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావుగౌడ్,ఎస్ఐ రామ్ చందర్,రాజేష్, సుంకు రామ్ చందర్,అఖిల్ పైల్వన్,కార్తిక్ యాదవ్, బిజెపి శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ మాట్లాడుతూ...గణేష్ ఉత్సవాలు ప్రజల్లో ఐక్యతను,సోదరభావాన్ని పెంపొందించడంలో ముఖ్యమైన పాత్ర అని పేర్కొన్నారు.భక్తిశ్రద్ధలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు యువత భాగస్వామ్యంతో గణేష్ ఆగమన్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎంవైఏ కర్నాటి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు,మాజీ వార్డు మెంబర్ మంద జగన్, చింతకింది మల్లేష్,శివ,తిరుమల రవి, తిరుమల సంతోష్,దిండిగల్ శ్రీకాంత్,తౌటం సతీష్,ఆనందాస్ కరుణాకర్ ,మధు,శెట్టి సాయికృష్ణ,మనోజ్,సాయి కిరణ్,ఆదిత్య,నిఖిల్,అఖిల్, అవినాష్, శ్యామల, శివకుమార్,బంటి,రోహిత్,శ్రీనాథ్,శ్రీకాంత్,కందకట్ల రోహిత్, సంతోష్ ,దీపక్,పులి శివకుమార్,ఆశిష్, వినీత్,ఆమంచ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సాయంత్రం 5:30 గం.లకు కార్వాన్ సరస్వతి శిశుమందిర్ లో ధర్మరక్షణ సభ..

ఈనెల 24 న బాలాపూర్ లో నిర్వహించతలపెట్టిన ధర్మరక్షణకు హైకోర్టు అనుమతి..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్08(సూర్యరేఖ)** భాగ్యనగర్ లోని కార్వాన్ లో సెప్టెంబర్ 9వ తేది బుధవారం సాయంత్రం 5:30గం.లకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్వాన్ అసెంబ్లీ నియోజకవర్గం ఆధ్వర్యంలో ధర్మరక్షణ సభ జరుగనున్నదని భారతీయ జనతా పార్టీ అనుబంధ ఓబీసీ మోర్చ గోల్కొండ జిల్లా కార్యనిర్వాహక సభ్యుడు వెంకటేష్ యాదవ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ...గణేష్ మండప నిర్వాహకుల భక్తులందరికీ ధర్మ రక్షణ సభ ఆత్మీయ ఆహ్వానం పలుకుతామని తెలిపారు.స్వసంస్కృతి పరిరక్షణ,జాతీయ భద్రత,హిందూ ఐక్యతను చాటడం కోసం ఈ సభల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.ఈ ధర్మ రక్షణ సభలో వినాయక మండప నిర్వాహకులు,భక్త జనులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నామని వెంకటేష్ యాదవ్ పేర్కొన్నారు.

**ఈనెల 24న బాలాపూర్ లో జరుగు ధర్మరక్షణ సభకు హైకోర్టు అనుమతి..**

బాలాపూర్ లో ఈనెల 24న నిర్వహించతలపెట్టిన ధర్మరక్షణ సభకు తెలంగాణ హైకోర్టు అనుమతిని మంజూరు చేసిందన్నారు.ఈ సభను శాంతియుతంగా నిర్వహించాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని హైకోర్టు సూచించిందని వెంకటేష్ యాదవ్ తెలిపారు.అలాగే ఈ సభకు తగిన రక్షణ కూడా కల్పించాలని హైదరాబాద్ సిటీ పోలీసులను ఆదేశించిందని,దీంతో పాటు తగిన విధంగా శానిటరీ వసతులు కూడా కల్పించాలని గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ కి సూచించిందన్నారు.సభకు తగిన భద్రత కల్పించాలని పోలీసులను ఆదేశించినందుకు హైకోర్టుకు వెంకటేష్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.

# ప్రివెంటివ్ మెజర్స్ పేరుతో బీఆర్ఎస్ నాయకుల హౌస్ అరెస్ట్..




ఉప్పల్‌లో ధర్నాలు,రాస్తారోకోలకు కాంగ్రెస్ నాయకులకు పోలీసులు సహకరిస్తున్నారంటూ బీఆర్ఎస్ నేతల ఆరోపణ

**ఉప్పల్,సెప్టెంబర్08(సూర్యరేఖ)** ప్రివెంటివ్ మెజర్స్ పేరుతో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు నిర్బంధించడంపై ఆ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉప్పల్, చిల్కానగర్, బీరప్పగడ్డ, రామంతపూర్,హబ్సిగూడ ప్రాంతాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులను మంగళవారం ఉదయం 6 గంటల నుంచే పోలీసులు హౌస్ అరెస్ట్ పేరుతో పోలీస్ స్టేషన్లకు తరలించి నిర్బంధించారని ఆయన ఆరోపించారు.మరోవైపు ఉప్పల్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు రాస్తారోకో



నిర్వహిస్తూ బీఆర్ఎస్ నాయకుల దిష్టిబొమ్మలను దహనం చేస్తుంటే,వారికి ఉప్పల్ పోలీసులు ఎస్కార్ట్‌గా ఉండి సహకరిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.ఈ విషయమై పోలీసులను ప్రశ్నించగా,తమను ప్రివెంటివ్ మెజర్స్ కింద అరెస్టు చేశామని,దిష్టిబొమ్మలు దహనం చేసిన వారిపైనా కేసులు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. పోలీసుల వైఖరి పక్షపాతంగా ఉందని ఆరోపించారు.ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తోందని,పోలీసులను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తోందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి మరో రెండు సంవత్సరాలు మాత్రమే మిగిలి ఉన్నాయని, పోలీసులు ఈ విషయాన్ని గమనించి ఎలాంటి పక్షపాతం లేకుండా అన్ని పార్టీలను సమానంగా చూడాలని కోరారు.పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తే బీఆర్ఎస్ నాయకులుగా తాము పూర్తిగా సహకరిస్తామని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ సత్తా ఏమిటో చూపిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,గంధం నాగేశ్వరరావు, హనుమంతురెడ్డి, బాబుయాదవ్, బోసాని పవన్, దయాకర్ రెడ్డి,నర్సింగ్ రావు,ముస్తాక్,టీఆర్ఎస్వీ ప్రశాంత్ గౌడ్,కరిపే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం..



**బెల్లంపల్లి,సెప్టెంబర్08(సూర్యరేఖ)** బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలను వారి ఇళ్ల వద్దకు వెళ్లి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడాన్ని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ తీవ్రంగా ఖండించారు .ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని,ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్టులు చేయడం అప్రజాస్వామిక చర్య అని అన్నారు.ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా.? ప్రజల తరపున గొంతెత్తితే కేసులు పెడతారా.?అని ప్రశ్నించారు.అరెస్టులతో తమ పోరాటాన్ని ఆపలేరని, ప్రజల హక్కులు,సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. అక్రమ అరెస్టులను వెంటనే నిలిపివేయాలని, లేనిపక్షంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అరెస్టయిన వారిలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్,పట్టణ అధ్యక్షుడు నూనెటి సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి విజయ్,సుందర్‌రావు,ఆసాది మధు,ఈట రాకేష్,సబ్బని అరుణ్,గోలి శివ,చరణ్,రాజులాల్ యాదవ్, గోపి,ఎలిగేటి శ్రీనివాస్,కేంశెట్టి శ్రీనివాస్, ధర్మేందర్,అరుణ్ తదితరులు ఉన్నారు.

## మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం..



**నిజాంపేట,సెప్టెంబర్08(సూర్యరేఖ)**మండల కేంద్రంలోని పీఎం శ్రీహైస్కూల్ లో మంగళవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలను మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి,గ్రామ సర్పంచ్ నరేందర్,లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో వాలీబాల్,కోకో,కబడ్డీ తదితర క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ పోటీలు మూడు రోజుల పాటు కొనసాగుతాయని, మండల స్థాయిలో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు మహేందర్, ఉపసర్పంచ్ గేరిగంటి బాబు,పీఈటీ ప్రవీణ్,సీఆర్పీ రాజు,వార్డు సభ్యుడు దుర్గయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాకు బదిలీపై వచ్చిన ఎక్సైజ్ శాఖ అధికారులు..



**కామారెడ్డి,సెప్టెంబర్08(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లాకు బదిలీపై పలువురు ఎక్సైజ్ శాఖ అధికారులు వచ్చారని ఎక్సైజ్ శాఖ అధికారి ముకుంద రెడ్డి తెలిపారు.జిల్లాలో వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహించేందుకు అధికారులు నియమితులయ్యారని ఆయన పేర్కొన్నారు.బదిలీపై వచ్చిన అధికారుల బి.శ్రీనివాస్--ఏపీఈఎస్,కామారెడ్డి,కె.పోశెట్టి--పీఅండ్ఈఐ,ఎస్‌హెచ్‌ఓ కామారెడ్డి, ఎం.డి.అక్బర్ హుస్సేన్--పీఅండ్ఈఐ,సీపీ సలాబత్‌పూర్,వై. సర్వేశ్వర్ రావు--పీఅండ్ఈఐ, ఎస్‌హెచ్‌ఓ దోమకొండ,జి.లావణ్య సంధ్య--పీఅండ్ఈఐ,ఎస్‌హెచ్‌ఓ బాన్సువాడ,వినోద్ రాథోడ్--పీఅండ్ఈఐ, ఎస్‌హెచ్‌ఓ బిచ్కుంద, మంగమ్మ--పీఅండ్ఈఐ,ఎస్‌హెచ్‌ఓ ఎల్లారెడ్డి వి.శ్రీనివాసులు--పీఅండ్ఈఐ,డీటీఎఫ్ కామారెడ్డి, టి.కిరణ్--పీఅండ్ఈ ఎస్ఐ, ఎస్‌హెచ్‌ఓ కామారెడ్డి కె.విజయ సిద్ధార్థ--పీఅండ్ఈఎస్ఐ ,ఎస్‌హెచ్‌ఓ కామారెడ్డి,ఎం.డి.షఫియుల్లా ఖాన్-- పీఅండ్ఈఎస్ఐ, ఎస్‌హెచ్‌ఓ బిచ్కుంద జిల్లాలో ఎక్సైజ్ శాఖ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, చట్టపరమైన నిబంధనలను కఠినంగా అమలు చేయడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా అధికారులు విధులు నిర్వహించాలని ముకుంద రెడ్డి సూచించారు

## ఉప్పల్‌లో కేటీఆర్,హరీష్ రావు దిష్టిబొమ్మల దహనం..

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి..



**ఉప్పల్,సెప్టెంబర్08(సూర్యరేఖ)**తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ నేతలను నిరసిస్తూ ఉప్పల్‌లో కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్,హరీష్ రావుల దిష్టిబొమ్మలను దహనం చేసి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల అనుచిత వ్యాఖ్యలకు కారణమైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్,హరీష్ రావులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుతో పాటు సంబంధిత ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన అసెంబ్లీ స్పీకర్ పదవికి గౌరవం ఇవ్వాలని ,రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వ్యక్తులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## అక్రమ డిప్యూటేషన్లను వెంటనే నిలిపివేయాలి..

**నిజాంపేట,సెప్టెంబర్08 (సూర్యరేఖ)**ఉపాధ్యాయుల సర్దుబాటు పేరుతో చేపట్టిన అక్రమ డిప్యూటేషన్లను వెంటనే నిలిపివేయాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్టిఎఫ్)డిమాండ్ చేసింది.ఈ మేరకు మంగళవారం జిల్లా



కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా టిఆర్టిఎఫ్ నాయకులు మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియలో ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా మెదక్ జిల్లా విద్యాశాఖ అధికారి ఇష్టానుసారంగా మండలాలు దాటి ఉపాధ్యాయులకు స్థానాలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని ఆరోపించారు. ఉపాధ్యాయుల సర్దుబాటుకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎమ్మెస్ నెంబర్.25 ప్రకారం మాత్రమే ప్రక్రియ చేపట్టాల్సి ఉన్నప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా సర్దుబాటు చేశారని పేర్కొన్నారు.ఈ విషయంపై సంఘం తరపున డీఈవో డీఈవోను వివరణ కోరగా,తమకు నచ్చిన విధంగా చేసుకోవాలని, అవసరమైతే ధర్నా కూడా చేసుకోవచ్చని చెప్పడం నిరంకుశ వైఖరికి నిదర్శనమని వారు ఆరోపించారు.అక్రమ డిప్యూటేషన్లతో పాటు డీఈవో దురుసు ప్రవర్తనను టిఆర్టిఎఫ్ తీవ్రంగా ఖండించింది.వెంటనే నిబంధనలకు విరుద్ధంగా జరిగిన ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులను పునఃపరిశీలించి,అక్రమ డిప్యూటేషన్లను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి,జిల్లా రెవెన్యూ అధికారి ద్వారా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం. ప్రణీద్ కుమార్,రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి బి.ఐలయ్య, నాయకులు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల నిర్వాహకులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి..

**నిజాంపేట,సెప్టెంబర్08 (సూర్యరేఖ)**మండల వ్యాప్తంగా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎస్సై రాజేష్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోలీస్ పోర్టల్‌లో





తప్పనిసరిగా నమోదు చేసుకోవా లని తెలిపారు.వినాయక మండ పాల ఏర్పాటుకు సంబంధించిన వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. నిర్వాహకులు ముందస్తుగా ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసి పోలీసు శాఖకు సహకరించాలని ఎస్సై రాజేష్ కోరారు.

## భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి వెంకట్ రెడ్డినగర్ డివిజన్ కన్వీనర్‌గా చెల్లోజు ఎల్లాచారి



**వెంకట్ రెడ్డినగర్,సెప్టెంబర్08(సూర్యరేఖ)** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి వెంకట్ రెడ్డినగర్ డివిజన్ కన్వీనర్‌గా చెల్లోజు ఎల్లాచారి నియమితులయ్యారు.రామంతపూర్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపకులు తిండేరు హనుమంతరావు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ కన్వీనర్ ఏనుగు రాజిరెడ్డి,సెంట్రల్ కమిటీ సభ్యులు రమేష్‌లు ఎల్లాచారిని వెంకట్ రెడ్డినగర్ డివిజన్ కన్వీనర్‌గా నియమించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎల్లాచారి మాట్లాడుతూ...తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన సమితి పెద్దలకు,నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. వెంకట్ రెడ్డినగర్ డివిజన్ పరిధిలో గణేష్ నిర్వహించేందుకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఉత్సవాల నిర్వహణలో ప్రజలు, భక్తులు ,యువతను భాగస్వామ్యం చేస్తూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షుడు రుద్రశేఖర్,మాలకొండరెడ్డి,సోమ శ్రీనివాస్ గుప్త,రామేశ్వరరావు, ఓబుల్ రెడ్డి,చింతకింది ప్రవీణ్, వార్ల బాలరాజు,రాపోలు సాయినాథ్,కొండేరు స్రవంతి తదితర సమితి నాయకులు పాల్గొని ఎల్లాచారికి శుభాకాంక్షలు తెలిపారు.

## కల్వకుంటలో ఘన వ్యర్థాల నిర్వహణపై కుటుంబాల ఆన్‌లైన్ మ్యాపింగ్..



**నిజాంపేట,సెప్టెంబర్08(సూర్యరేఖ)** మండలంలోని కల్వకుంట గ్రామపంచాయతీలో ఘన వ్యర్థాల నిర్వహణ--2026నియమావళికి సంబంధించి మంగళవారం వార్డుల వారీగా కుటుంబాల ఆన్‌లైన్ మ్యాపింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి వార్డులో కుటుంబాల వివరాలను ఆన్‌లైన్‌లో మ్యాపింగ్ చేస్తూ,ఘన వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్యామల,పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్,వార్డు సభ్యులు మన్నే మహిపాల్,నూజహత్ సుల్తానా హాజీ,మంగలి భారతమ్మ,మద్దెల భవానీ లక్ష్మణ్,రంగా కృష్ణ, బ్యాగరి రేణుక,బాస పద్మస్వామి,ఫీల్డ్ అసిస్టెంట్ కుమ్మరి బాలరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్‌లో నిజాంపేట పాఠశాలల సత్తా..



**నిజాంపేట,సెప్టెంబర్08(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని పీఎం శ్రీపాఠశాలలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జిఎఫ్) అండర్--14,అండర్--17వాలీబాల్ క్రీడల్లో నిజాంపేట పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.అండర్--17బాలుర విభాగంలో నిజాంపేట పాఠశాల జట్టు ప్రథమ స్థానం సాధించగా,కల్వకుంట పాఠశాల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది.అదేవిధంగా అండర్--14బాలుర విభాగంలో నిజాంపేట పాఠశాల జట్టు ప్రథమ స్థానం సాధించగా,చల్మెడ పాఠశాల జట్టు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది.ఈ సందర్భంగా విజేతలను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## తహసిల్దార్ కార్యాలయానికి జిరాక్స్ ప్రింటర్ అందజేత..




**నిజాంపేట,సెప్టెంబర్08(సూర్యరేఖ)** మండలం రాంపూర్ గ్రామ సర్పంచ్ పొన్నబోయిన ప్రవీణ్ మంగళవారం నిజాంపేట తాహసిల్దార్ కార్యాలయానికి జిరాక్స్ ప్రింటర్‌ను తాహసిల్దార్ శ్రీనివాస్,డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ,లకు అందజేశారు.కార్యాలయ కార్యకలాపాలకు ఉపయోగపడేలా ఈ ప్రింటర్‌ను అందించినట్లు తెలిపారు.అనంతరం సర్పంచిని తాహసిల్దార్ శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనిల్,స్వామి సయ్యద్,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి పరీక్ష శిబిరం..

**బెల్లంపల్లి,సెప్టెంబర్08(సూర్యరేఖ)** లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి ఆధ్వర్యంలో శాంభవి ఐవిజన్ సెంటర్ సహకారంతో స్థానిక ప్రజల ప్రయోజనార్థం మంగళవారం ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి టౌన్ ఎస్‌హెచ్ఓ శ్రీనివాస్ రావు ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.లయన్ కొంకటి అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి,కంటి సమస్యలపై అవగాహన కల్పించారు.మొత్తం 60మంది శిబిరానికి హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు.పరీక్షల్లో ఏడుగురికి కంటి శుక్లం సమస్య ఉన్నట్లు గుర్తించి, వారికి శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించారు.తదుపరి చికిత్స,శస్త్రచికిత్స కోసం వారిని బెల్లంపల్లి లయన్స్ ఐ హాస్పిటల్‌కు పంపించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ...ప్రజలకు కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు,అవసరమైన వారికి ఉచితంగా కంటి పరీక్షలు అందించడం ద్వారా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బీపీఏ అధ్యక్షుడు మేరు ప్రభాకర్,కార్యదర్శి ఈగ వెంకటస్వామి, ఉపాధ్యక్షుడు ఆదర్శ్ వర్ధన్ రాజు,తదితరులు పాల్గొన్నారు.




# శేఖర్ బస్తీలో విద్యుత్ సమస్యలపై డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్ పరిశీలన..





**రామంతాపూర్,సెప్టెంబర్08(సూర్యరేఖ)** రామంతాపూర్ డివిజన్ పరిధిలోని శేఖర్ బస్తీలో నెలకొన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్ విద్యుత్ శాఖ ఏఈ మేఘనాథ్ తో కలిసి మంగళవారం బస్తీలో పర్యటించారు.శేఖర్ బస్తీలో విద్యుత్‌కు సంబంధించిన3-ఫేజ్ లైన్‌తో పాటు విద్యుత్ స్తంభాల కారణంగా స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమాచారం అందుకున్న శ్రీకాంత్ యాదవ్ వెంటనే స్పందించి,విద్యుత్ శాఖ అధికారితో కలిసి సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించారు.స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుని,విద్యుత్ లైన్లు, పోల్స్ పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ సమస్యలను శ్రీకాంత్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు.సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ముఖ్యంగా ప్రజలకు ఇబ్బందిగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి,అవసరమైన చోట కొత్త విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ విషయాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, ఆయనతో చర్చించి శేఖర్ బస్తీలో కొత్త విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేయిస్తామని శ్రీకాంత్ యాదవ్ హామీ ఇచ్చారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విద్యుత్ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.స్థానిక సమస్యలను తెలుసుకుని వెంటనే స్పందించి విద్యుత్ శాఖ అధికారితో కలిసి బస్తీలో పర్యటించడం పట్ల కాలనీ వాసులు శ్రీకాంత్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ పర్యటనలో కాలనీ వాసులు ప్రవీణ్,షేర్వానాద్, మనోహర్ యాదవ్,శ్రీకాంత్,మహేష్, అంబికా, రూప, విజయ,జైవిజయ స్వరూప్,శాంతమ్మ,శ్రీధర్,సచిన్, చింటు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌పీవీ టీకాతో బాలికలకు ఆరోగ్య రక్షణ..





**చికిత్స కంటే నివారణే ముఖ్యం..**

**14,15 ఏళ్ల బాలికలు టీకా తీసుకోవాలి..**

**అపోహలు వీడి అవగాహనతో ముందుకు సాగాలి..**

**ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు నందిగామ జనార్ధనాచారి**

**మరిపెడ,సెప్టెంబర్08(సూర్యరేఖ)** బాలికల ఆరోగ్య పరిరక్షణకు హెచ్‌పీవీ టీకా ఎంతో కీలకమని మరిపెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు నందిగామ జనార్ధనాచారి అన్నారు.మంగళవారం పాఠశాలలో బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జనార్ధనాచారి మాట్లాడుతూ...మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్)ను నివారించేందుకు కౌమార దశలోనే హెచ్‌పీవీ టీకా తీసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు.ముఖ్యంగా14,15 సంవత్సరాల బాలికలకు హెచ్‌పీవీ టీకా ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవచ్చని వివరించారు.చికిత్స కంటే నివారణే ముఖ్యం అని పేర్కొంటూ,హెచ్‌పీవీ టీకాపై విద్యార్థినులు, తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు గురికావద్దని సూచించారు.టీకా సురక్షితమైనదని,వైద్య ఆరోగ్య సిబ్బంది సూచనల మేరకు టీకా తీసుకోవాలని కోరారు.బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది కావేటి మంగమ్మ,ఎస్‌వీఎస్ ఆచార్యులు, నాగమణి,అనసూర్య,మహిళా ఉపాధ్యాయులు స్వప్న,శౌరి,జహేదా బేగం, అనిత, సుధ,విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 10న 'ఛలో హైదరాబాద్'ను విజయవంతం చేయాలి..

**ఉద్యోగులు,ఉపాధ్యాయులు,పెన్షనర్లు భారీగా తరలిరావాలి..**

**పీఆర్సీ,డీఏలు,పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి..**

**సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలి..**

**టీజీఈజేఏసీ అడిషనల్ సెక్రటరీ జనరల్ కీసర రమేష్‌రెడ్డి**






**మరిపెడ,సెప్టెంబర్08(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రఉద్యోగులు,ఉపాధ్యాయులు, పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించనున్న ఉద్యోగుల హక్కుల సాధన సభను విజయవంతం చేయాలని టీజీఈజేఏసీ అడిషనల్ సెక్రటరీ జనరల్ కీసర రమేష్‌రెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం మరిపెడలో ఛలో హైదరాబాద్ పోస్టర్ ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... ఉద్యోగులు,పెన్షనర్ల న్యాయమైన హక్కులు,డిమాండ్ల సాధన కోసం చేపడుతున్న ఈ సభకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు,ఉపాధ్యాయులు,పెన్షనర్లు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.2023 నుంచి పెరిగిన ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ అమలు చేయాలని,పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యోగులు,పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ప్రతి నెల కనీసం రూ.2వేల కోట్ల చొప్పున చెల్లించాలని కోరారు.కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానంను పునరుద్ధరించాలని,న్యూ ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్‌ను పూర్తిస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు ఇంకా పరిష్కారం కాని ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రమేష్‌రెడ్డి కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటమే మార్గమని,ప్రతి ఉద్యోగి,ఉపాధ్యాయుడు,పెన్షనర్ సెప్టెంబర్ 10న హైదరాబాద్‌కు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీఏసీ నాయకులు నందిగామ జనార్ధనాచారి,లింగాల మహేష్‌గౌడ్,అర్జున్,దేవులా, మురళీకృష్ణ,లెనిన్,సురేష్, సోమ్లా,వెంకటేశ్వరరా వు, మంగూ, జహీరుద్దీన్, హరి, సందీప్,కవిత,రజిత ,జహేదాబేగం,శౌరీ, స్వప్న, సుధా, ప్రకాష్, బాబురావు,సారయ్య,లాల్‌చంద్,శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక..





**అధ్యక్షులుగా జేర్రిపోతుల బాలకిషన్,ప్రధాన కార్యదర్శిగా కనుకుంట్ల అనిల్ కుమార్**

**చిలుకానగర్,సెప్టెంబర్08(సూర్యరేఖ)** ఎమ్మార్పీఎస్ సంస్థాగత నిర్మాణ కార్యక్రమంలో భాగంగా చిల్కానగర్ డివిజన్‌కు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు,జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ ఎన్నిక నిర్వహించారు.ఈ సమావేశానికి ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొరపాక అంజి మాదిగ అధ్యక్షత వహించగా మేడ్చల్--మల్కాజిగిరి మాజీ అధ్యక్షులు ప్రణయ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అంతగల్ల అశోక్ ఆధ్వర్యంలో విశ్రాంత ఉపాధ్యాయులు శామీర్‌పేట చంద్రయ్య, రాయగిరి జ్ఞానేశ్వర్,గండి నర్సింగరావు, పలమాకుల పరుశరాములు,పల్లె నర్సింగరావు తదితరుల సమన్వయంతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కమిటీ అధ్యక్షులుగా జేర్రిపోతుల బాలకిషన్ ఉపాధ్యక్షులుగా గంధమల్ల నరేష్, ప్రధాన కార్యదర్శిగా కనుకుంట్ల అనిల్ కుమార్, అధికార ప్రతినిధిగా పొట్ట వినోద్ కుమార్, సహాయ కార్యదర్శులుగా ఎర్ర రాజు,పుట్ట రాజు కోశాధికారిగా పానుగంటి నాగరాజు,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ బలోపేతానికి,సంస్థ ఆశయాల సాధనకు నూతన కమిటీ కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దాసరి యాదగిరితో పాటు నియోజకవర్గ నాయకులు,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# దోపిడీ లేని సమాజం కోసం పోరాడాలి..





**ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి..**

**కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలను చైతన్యపరచాలి..**

**సీపీఐ(ఎం)జిల్లా కార్యవర్గ సభ్యులు అలవాల వీరయ్య**

**మరిపెడ,సెప్టెంబర్08(సూర్యరేఖ)** దోపిడీ లేని సమాజ నిర్మాణం కోసం నిరంతరం పోరాడాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యవర్గ సభ్యులు అలవాల వీరయ్య పిలుపునిచ్చారు.మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలో సీపీఐ(ఎం) మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు మంగళవారం ప్రారంభమయ్యాయి.ముందుగా సీనియర్ నాయకులు ఎర్ర వెంకన్న పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం నిర్వహించిన సభలో వీరయ్య మాట్లాడుతూ...దేశ సంపద కొద్దిమంది పెట్టుబడిదారుల చేతుల్లో కేంద్రీకృతమవుతోందని,దీంతో ప్రజల మధ్య ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలు,చట్టాల వల్ల కార్మికులు,రైతులు,ఉద్యోగ,ఉపాధి రంగాలకు తీవ్ర నష్టం జరుగుతోందని ఆరోపించారు.వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న రైతులు,వ్యవసాయ కూలీల బతుకులు ప్రభుత్వ విధానాల కారణంగా దుర్భరంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజా సమస్యలపై ఐక్యంగా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం)మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ అధ్యక్షత వహించారు.ఖమ్మం జిల్లా సీపీఐ(ఎం)నాయకులు,స్టడీ సర్కిల్ ఇన్‌చార్జి బోడపట్ల రవీందర్ మతం,మతతత్వం అంశంపై శిక్షణ తరగతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు జిన్నా లచ్చన్న,కొండ ఉప్పలయ్య,బోడపట్ల రాజశేఖర్,మమత,నందిపాటి ఉప్పలమ్మ, వెంకన్న,బాణాల రాజయ్య,షరీఫ్,అల్లి శ్రీనివాస్‌రెడ్డి,లక్ష్మారెడ్డి,జినక సైదులు, జామ్మూర్తి,కామెండ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గుండె ఆరోగ్యానికి ఫిజియోథెరపీ కీలకం..

**మెడిసిటి కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీలో ఘనంగా ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం..**





**మేడ్చల్,సెప్టెంబర్08(సూర్యరేఖ)**ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘన్‌పూర్‌లోని మెడిసిటి కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించడంతో పాటు కళాశాల ఆడిటోరియంలో ఫిజియోథెరపీ ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. షేర్ మెడికల్ కేర్ ఫౌండేషన్ అకడమిక్ డైరెక్టర్ డా. సి.మల్లికార్జునరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.డా. రమేష్ రెడ్డి మాట్లాడుతూ..ఆధునిక వైద్యరంగంలో ఫిజియోథెరపీకి ఎంతో ప్రాధాన్యత ఉందని,చికిత్స అనంతరం రోగులు తిరిగి సాధారణ శారీరక స్థితికి చేరుకోవడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.కళాశాల ప్రిన్సిపల్ డా.మహమ్మద్ రఫి మాట్లాడుతూ.. 2026లో గుండె సంబంధిత వ్యాధుల చికిత్సలో ఫిజియోథెరపీ పాత్రపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.డా. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ.. వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స కంటే ముందుగానే గుర్తించి నివారించడం ముఖ్యమన్నారు.గుండె సంబంధిత సమస్యలను ప్రారంభ దశలో గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే విలువైన ప్రాణాలను కాపాడవచ్చని సూచించారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ప్రత్యేక స్కిట్లు ఆకట్టుకున్నాయి.ఫిజియోథెరపిస్టులు అందించే వివిధ చికిత్సా విధానాలపై విద్యార్థులు అవగాహన కల్పించారు.పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డా. రామ్ కళ్యాణ్,ప్రొఫెసర్ ఎస్.హైమావతి, అధ్యాపకులు,వైద్యులు,విద్యార్థులు పాల్గొన్నారు

## కాంగ్రెస్,బిఆర్ఎస్ దొంగ డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారు..

**నేమూరి శంకర్ గౌడ్**



**కామారెడ్డి,సెప్టెంబర్08(సూర్యరేఖ)** కాంగ్రెస్ బిఆర్ఎస్ దొంగ డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని జనసేన పార్టీ తెలంగాణ ఇన్చార్జి నేమూరి శంకర్ గౌడ్ అన్నారు.ప్రజలు చెల్లించే పన్నుల సొమ్ముతో నడిచే చట్టసభల్లో ప్రజా సమస్యలే ప్రధాన చర్చ కావాలి కానీ,కాంగ్రెస్,భారత రాష్ట్ర సమితి నాయకుల రాజకీయ ఆధిపత్యం కోసం శాసనసభను అడ్డగా చేసుకొని ప్రవర్తించడం సిగ్గుచేటని ఆయన అన్నారు తెలంగాణలో రాజకీయ అనిచ్చితి నెలకొన్నదనిసంగతి తెలంగాణకు ప్రత్యామ్నాయ పరిపాలన కావాలన్న అంశం అర్థం అవుతుందని,ప్రజా సమస్యలపై ఉమ్మడిగా చర్చించి పరిష్కారాలను వెతికి ప్రభుత్వాన్ని జవాబుదారీగా నిలబెట్టుకోవాల్సిన శాసనసభలో చోటు చేసుకున్న పరిమాణాలను తెలంగాణ ప్రజలు తీవ్రంగా అసహ్యించుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 22ఏ,ఫీజు రియంబర్స్మెంట్,రైతుల సమస్యలు,నిరుద్యోగం, విద్యా,వైద్యం,ధరల పెరుగుదల,రహదారులు,సాగునీరు,సంక్షోభం, అవినీతి పరిపాలన వైఫల్యాలు ఇలాంటి అనేక సమస్యలు ఉన్నాయి సభలో చర్చించాల్సిన అంశాల స్థానంలో ఎవరు ఎవరిని అడ్డుకుంటున్నారు.ఎవరు సభకు రాలేదు.ఎవరు ఏ దుస్తులు ధరించారు.ఎవరు నిబంధనలు ఉల్లంఘించారు.వంటి విషయాలే ప్రధాన రాజకీయ చర్చగా మారితే అది ప్రజాస్వామ్యానికి ఎలాంటి సందేశం ఇస్తుంది. అధికారపక్షం ప్రభుత్వాన్ని నడపాలి,ప్రతిపక్షం ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి,ప్రభుత్వం తప్పు చేస్తే నిలదీయాలి,ప్రత్యామ్నాయ విధానాలను సూచించాలి.సభ సమయాన్ని వృధా చేయకూడదు ప్రజా సమస్యలపై నిర్మాణతాకంగా వ్యవహరించాలి, చర్చల స్థానంలో నినాదాలు,ఆరోపణలు,రాజకీయ ఆధిపత్య పోటీ కొనసాగితే ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం పోతుంది.కాంగ్రెస్ భారత రాష్ట్ర సమితి పార్టీలు దొంగా డ్రామాలను ఆపి ప్రజా సమస్యలపై చర్చ జరపాలని జనసేన పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని శంకర్ గౌడ్ అన్నారు .

## ఉపసర్పంచ్‌లకు అధికారాలు కల్పించాలి..



**మందమర్రి,సెప్టెంబర్08(సూర్యరేఖ)** గ్రామపంచాయతీల పాలనలో ఉపసర్పంచ్‌లకు తగిన అధికారాలు,బాధ్యతలు కల్పించడంతో పాటు గౌరవ వేతనం,జాయింట్ చెక్ పవర్ ఇవ్వాలని ఉప సర్పంచ్‌ల ఫోరం మందమర్రి మండల అధ్యక్షుడు గిర్నాటి జనార్ధన్ ప్రభుత్వాన్ని కోరారు.ఉప సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తీక్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మందమర్రి మండలంలోని వివిధ గ్రామాల ఉపసర్పంచ్‌లు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరారు.ఈ సందర్భంగా మందమర్రి, రామకృష్ణాపూర్ పోలీసులు పలువురు ఉపసర్పంచ్‌లను ముందస్తుగా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్లకు తరలించారు.ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ...గ్రామ ప్రజల చేత ఎన్నికైన ఉపసర్పంచ్‌లకు పాలనలో తగిన ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ఉపసర్పంచ్‌లకు భాగస్వామ్యం కల్పించడంతో పాటు అభివృద్ధి పనుల శిలాఫలకాలపై వారి పేర్లను కూడా పొందుపరచాలని కోరారు.అదేవిధంగా ఉప సర్పంచ్‌లకు గౌరవ వేతనం ,గ్రామపంచాయతీల్లో జాయింట్ చెక్ పవర్ కల్పించాలని,వార్డు సభ్యులకు సైతం తగిన గౌరవ వేతనం అందించాలని డిమాండ్ చేశారు.ఎన్నికైన ప్రజాప్రతినిధులుగా తమ హక్కులు, విధులకు అనుగుణంగా అధికారాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు శాంతియుతంగా ప్రయత్నిస్తున్న సమయంలో ఉపసర్పంచ్‌లను నిర్బంధించడం సరికాదని జనార్ధన్ అన్నారు. ప్రభుత్వం వెంటనే ఫోరం నాయకులతో చర్చించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.హక్కుల సాధన కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో తమ కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్‌లు దుర్గం శ్రీనివాస్,పోరెడ్డి మొండి,రాజన్న,ఎంబడి సతీష్, దుర్గం పోశం తదితరులతో పాటు వివిధ గ్రామాల ఉపసర్పంచ్‌లు,ఫోరం నాయకులు పాల్గొన్నారు.

# యువత చూపు జనసేన వైపు..





**జనసేనలో 50మంది యువత చేరికలు..**

**జడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాం..**

**చుంచు రాజకిరణ్**

**మంచిర్యాల,సెప్టెంబర్08(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం పార్టీ సీనియర్ నాయకులు ఆవుల సాగర్,పిట్టల సుధాకర్ ఆధ్వర్యంలో పలువురు యువకులు జనసేన పార్టీలో చేరారు.పెద్దపల్లి, ఆదిలాబాద్ కో-ఆర్డినేటర్ చుంచు రాజకిరణ్, పెద్దపల్లి కో-ఆర్డినేటర్ మంథని సంపత్‌లు కండువాలు కప్పి రాసమల్ల రాజేష్‌తో పాటు సుమారు 50మంది యువతను పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా యువకులు మద్రి శ్రవణ్,మద్రి కృష్ణ,కళ్యాణ్,కుమ్మరి సూర్యచంద్ర, వినోద్,వైష్ణవ తదితరులు నాయకుల సమక్షంలో జనసేన పార్టీలో చేరారు.ఈ సందర్భంగా చుంచు రాజకిరణ్ మాట్లాడుతూ...జనసేన పార్టీ యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు జనసేన పార్టీ సిద్ధంగా ఉందని, జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో పార్టీ నాయకులు ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నద్ధమవుతున్నారని తెలిపారు.యువత పెద్ద సంఖ్యలో పార్టీలో చేరడం శుభపరిణామమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నల్లతిగల మహేష్,ఆవునూరి రమేష్, మల్లంపెల్లి విష్ణు,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ నిరసన..

**బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆందోళన**

**బెల్లంపల్లి,సెప్టెంబర్ 08** తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చేసినట్లు పేర్కొంటున్న అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి పిలుపుమేరకు పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్ యాదవ్,టీపీసీసీ సభ్యుడు చిలుముల శంకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...అణగారిన వర్గాలకు చెందిన వ్యక్తులు ఉన్నత పదవుల్లో కొనసాగడాన్ని బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు.రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న శాసనసభ స్పీకర్‌ను,ఆయన కుటుంబ సభ్యులను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు.రాజకీయ విమర్శలు చేయడం వేరని,అయితే వ్యక్తిగతంగా, కుటుంబ సభ్యులను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమని పేర్కొన్నారు.దళిత స్పీకర్‌ను అవమానించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌పై చర్యలు తీసుకోవాలని,ఆయన శాసనమండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.తాతా మధుపై చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.కేసీఆర్ హయాంలో దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని నాయకులు ఆరోపించారు.దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానన్న హామీ,మూడు ఎకరాల భూమి,దళిత బంధు వంటి అంశాలను ప్రస్తావిస్తూ బీఆర్ఎస్ పాలనపై విమర్శలు చేశారు.ప్రస్తుత ఘటనపై కేసీఆర్‌కు బాధ్యత ఉంటే తాతా మధుసూదన్‌పై వెంటనే పార్టీ పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి,బండి ప్రభాకర్ యాదవ్,చిలుముల శంకర్,దేవసాని ఆనంద్,జమ్మికుంట విజయ్,పొరండ్ల సత్యవతి, చింతల వసంత,మాజీ కౌన్సిలర్ గెల్లి రాజలింగు, దామర శ్రీనివాస్,ఆదర్శ్ వర్ధన్,దుబాసి







వెంకటస్వామి,ఎండీ వాజిద్ బాయ్,ఎంఏ ఖలీల్, అరకొండ మొండి,దాసరి రాజలింగు,పెరంపెల్లి పరమేష్,సాయి కిరణ్,గుజ్జ రవి,సూరం బానేష్ తదితరులు పాల్గొన్నారు.అలాగే కాంగ్రెస్ పార్టీకి చెందిన వివిధ విభాగాల అధ్యక్షులు,34 వార్డుల ముఖ్యకార్యకర్తలు,మాజీ ప్రజాప్రతినిధులు,మహిళా నాయకులు,యువజన నాయకులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తాతా మధును వెంటనే సస్పెండ్ చేయాలి..

**కాంగ్రెస్ జన్నారం మండల అధ్యక్షుడు నందు నాయక్**



**జన్నారం,సెప్టెంబర్08(సూర్యరేఖ)** అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ, ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందు నాయక్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ దళిత వ్యతిరేక పార్టీగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.దళితులు ఉన్నత పదవుల్లో ఉంటే కొందరి కళ్లకు కనిపించడం లేదని విమర్శించారు.స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి తాతా మధు చేసిన వ్యాఖ్యలు తెలంగాణ సమాజానికి సిగ్గుచేటని అన్నారు.తాతా మధు వ్యాఖ్యలపై కేసీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మంద రాజేష్,ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం,ఏఎంసీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ-భూమేష్,ఏఎంసీ వైస్ చైర్మన్ ఫాసిఉల్లా,జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముజాఫర్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు మామిడిపెల్లి ఇంద్రయ్య,ఎండీ రియాజోద్దీన్, కుదిరే వెంకన్న,హేమంత్ చారి,గొర్రె మహేష్ యాదవ్,సీనియర్ నాయకులు ,సోషల్ మీడియా నాయకులు,సర్పంచులు,వార్డు సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాస్ కమ్యూనికేషన్‌లో ప్రాన్నుతకు రెండు స్వర్ణ పతకాలు..



**హైదరాబాద్,సెప్టెంబర్08(సూర్యరేఖ)**ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం విభాగంలో దాసి ప్రాన్నుత రెండు స్వర్ణ పతకాలు సాధించారు.ఈ ఘనతతో ఆమె కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది.పెద్దపల్లి జిల్లా కూనారం గ్రామానికి చెందిన ప్రాన్నుత ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో జన్మించారు.బెంగళూరు,వరంగల్‌లోని కేంద్రీయ విద్యాలయాల్లో విద్యాభ్యాసం చేసిన ఆమె పదో తరగతి,ఇంటర్మీడియట్‌లో టాపర్‌గా నిలిచారు.అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరాఠ్వాడా విశ్వవిద్యాలయంలో గ్రాడ్యుయేషన్‌లోనూ ప్రతిభ కనబరిచి టాపర్‌గా నిలిచారు.తర్వాత ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మాస్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజంలో పీజీ పూర్తి చేశారు.ప్రాన్నుత మాజీ భారత వైమానిక దళ అధికారి దాసి ప్రభాకర్,ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కల్పన దంపతుల కుమార్తె ప్రభాకర్ భారత వైమానిక దళంలో సేవలందించడంతో పాటు కార్గిల్ యుద్ధంలోనూ పాల్గొన్నారు. దేశానికి అందించిన సేవలకు గుర్తింపుగా పతకం అందుకున్నారు .ప్రాన్నుత రెండు స్వర్ణ పతకాలు సాధించడం తమ కుటుంబానికి ఎంతో గర్వకారణమని తల్లిదండ్రులు తెలిపారు.ఆమె సాధించిన విజయం క్రమశిక్షణ, అంకితభావం,పట్టుదలకు నిదర్శనమని పేర్కొన్నారు.

## ధర్మకర్తకు ధన్యవాదాలు.. భక్తజనులు





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్08(సూర్యరేఖ)** శేరిలింగంపల్లి నియోజకవర్గం, కొండాపూర్ విలేజ్, మసీద్ బండలోని శ్రీశ్రీశ్రీ స్వయంభూ వీరాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ ధర్మకర్త మారబోయిన సందీప్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీవీరాంజనేయ స్వామి వారికి పండిత శ్రేష్టులచే శాస్త్ర యుక్తంగా ప్రత్యేక పూజలను నిర్వహించి,ధూప ధీప నైవేద్యాలను సమర్పించారు.అనంతరం,శ్రీవీరాంజనేయస్వామి సన్నిధిలో పూజలందుకున్న నైవేద్య ప్రసాదాలను స్వామి దర్శనార్థమై విచ్చేసిన భక్త జనులందరికీ ధర్మకర్త మారబోయిన సందీప్ యాదవ్ స్వయంగా తన అమృతహస్తాలతో అందజేస్తూ సర్వేజనా సుఖినోభవంతు అంటూ భక్త జనులందరిని ఆశీర్వదిస్తూ,శ్రీశ్రీశ్రీ స్వయంభూ వీరాంజనేయస్వామి వారి దివ్య ఆశీస్సులు భక్తజనులందరి మీద ఉండాలని,అందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని శ్రీవీరాంజనేయస్వామి వారిని వేడుకున్నట్లుగా తెలియజేశారు.ఈ సందర్భంగ భక్తజనులు మాట్లాడుతూ...మసీద్ బండలో శ్రీస్వయంభూ వీరాంజనేయ స్వామి వారి ఆలయాన్ని అభివృద్ధి చేస్తూ భక్తజనులందరికీ ఆ స్వామివారి ఆశీస్సులను అందుకునేలా అవకాశం కల్పించినందుకు ధర్మకర్త మారబోయిన సందీప్ యాదవ్ కు కృతజ్ఞతా భావంతో ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## మియాపూర్ సర్కిల్-48లోని సరస్సులను పరిశీలించిన అధికారులు..



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్08( సూర్యరేఖ)** మియాపూర్ సర్కిల్-48లోని వివిధ సరస్సు పాయింట్‌లను కొత్తకుంట గురునాథం సరస్సు మరియు రేగులకుంట వద్ద తవ్విన బేబీ పాండ్‌ను డిసి మియాపూర్, ట్రాఫిక్, లాడఆర్డర్,హైడ్రా మరియు ఇంజినీరింగ్ సిబ్బందితో కలిసి పరిశీలించారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713

# ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు తప్పవు..

**ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేసి భూములను స్వాధీనం చేసుకోవాలి..**

**తహసీల్దార్‌ను ఆదేశించిన సబ్ కలెక్టర్**



**బెల్లంపల్లి,సెప్టెంబర్08(సూర్యరేఖ)** ప్రభుత్వ భూములను ఆక్రమించి సాగు చేసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్‌కుమార్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం భీమిని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బికర్ణదాస్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌తో ఆయన సమావేశమై ప్రభుత్వ భూముల ఆక్రమణల వివరాలను అడిగి తెలుసుకున్నారు. భీమిని మండలంలోని 395సర్వే నంబర్‌లో ఎంతమంది వ్యక్తులు ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారో పూర్తి వివరాలను సేకరించి జాబితా సిద్ధం చేయాలని సబ్ కలెక్టర్ సూచించారు. ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేసి,నిబంధనల ప్రకారం భూములను స్వాధీనం చేసుకోవాలని తహసీల్దార్‌ను ఆదేశించారు.ఆక్రమిత భూములను తహసీల్దార్,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌తో కలిసి సబ్ కలెక్టర్ పరిశీలించారు.ఇటీవల పత్రికలో ప్రచురితమైన వార్తా కథనంపై స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రభుత్వ భూముల ఆక్రమణలపై విచారణ జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశించినట్లు సబ్ కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని ప్రభుత్వ భూముల వివరాలను సేకరించి, ఆక్రమణలను గుర్తించే ప్రక్రియ చేపట్టినట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లయితే సంబంధిత వ్యక్తులపై కూడా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు.రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి మండలంలోని తంగళ్లపల్లిలో కొనసాగుతున్న రీసర్వే ప్రక్రియను కూడా సబ్ కలెక్టర్ పరిశీలించారు. రీసర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.త్వరలో మరో మూడు రెవెన్యూ గ్రామాల్లో రీసర్వే ప్రారంభించనున్న నేపథ్యంలో ముందుగా గ్రామ సభలు నిర్వహించి, ప్రజలకు పూర్తి వివరాలు తెలియజేసిన అనంతరం రీసర్వే ప్రక్రియ చేపట్టాలని తహసీల్దార్‌కు సూచించారు.ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని,నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి ఆక్రమిత భూములను స్వాధీనం చేసుకోవాలని సబ్ కలెక్టర్ మనోజ్‌కుమార్ స్పష్టం చేశారు.కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కిషన్‌రావు,జూనియర్ అసిస్టెంట్ చిరంజీవి,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సభాపతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాత మధుపై కఠిన చర్యలు తీసుకోవాలి..

**తాత మధును వెంటనే బర్తరఫ్ చేయాలి..**

**రాజ్యాంగ పదవుల గౌరవాన్ని కాపాడాలి..దళిత సంఘాల ఐక్యవేదిక డిమాండ్**





**రాజేంద్రనగర్,సెప్టెంబర్08(సూర్యరేఖ)** రాజ్యాంగ పదవిలో ఉన్న శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి తాత మధు చేసినట్లు పేర్కొంటున్న అసభ్యకరమైన,పరుష పదజాలంతో కూడిన అనుచిత వ్యాఖ్యలను దళిత సంఘాల ఐక్య వేదిక తీవ్రంగా ఖండించింది.సభాపతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాత మధుపై ప్రభుత్వం,సంబంధిత పార్టీ నాయకత్వం వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.రాజేంద్రనగర్--అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని ప్రధాన కూడలిలో దళిత సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి తాత మధు దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ,రాజ్యాంగ పదవుల్లో ఉన్న వ్యక్తుల గౌరవాన్ని కించపరిచే విధంగా ఎవరైనా వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.రాజ్యాంగ పదవిపై అవమానకర వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు,రాజ్యాంగ వ్యవస్థకు అవమానకరమని వారు పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో రాజకీయ విమర్శలకు,భిన్నాభిప్రాయాలకు స్థానం ఉన్నప్పటికీ,రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వ్యక్తుల గౌరవాన్ని కించపరిచే విధంగా వ్యక్తిగత దూషణలకు పాల్పడటం ఎంతమాత్రం సమంజసం కాదని స్పష్టం చేశారు.శాసనసభ సభాపతి పదవి ఒక వ్యక్తికి మాత్రమే సంబంధించినది కాదని,రాజ్యాంగ వ్యవస్థలో అత్యంత కీలకమైన బాధ్యతతో కూడిన పదవి అని తెలిపారు.అలాంటి పదవిలో ఉన్న వ్యక్తిని ఉద్దేశించి అనుచిత భాషను ఉపయోగించడం ప్రజాస్వామ్య సంప్రదాయాలను అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజకీయ నాయకులు ,ప్రజాప్రతినిధులు,ప్రజా జీవితంలో ఉన్న ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను గౌరవించాలని సూచించారు.రాజకీయంగా ఎలాంటి విభేదాలు ఉన్నప్పటికీ,వ్యక్తిగత విమర్శలు,పరుష పదజాలం,అసభ్యకర వ్యాఖ్యలకు తావివ్వకూడదని అన్నారు.ప్రజాస్వామ్యంలో ఆరోగ్యకరమైన చర్చకు, విమర్శలకు అవకాశం ఉండాలని,అయితే రాజ్యాంగ పదవుల ప్రతిష్ఠను దెబ్బతీసే వ్యాఖ్యలు మాత్రం ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. సభాపతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాత మధుపై సంబంధిత పార్టీ నాయకత్వం వెంటనే విచారణ జరిపి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల ఐక్య వేదిక డిమాండ్ చేసింది.అవసరమైతే ఆయనను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కోరింది.ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా పార్టీ స్థాయిలో కఠిన హెచ్చరికలు జారీ చేయాలని,రాజ్యాంగ పదవుల గౌరవాన్ని కాపాడే విధంగా రాజకీయ పార్టీలన్నీ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించింది.ప్రజాస్వామ్యంలో రాజకీయ పోరాటం విధానాలపై ఉండాలి తప్ప వ్యక్తిగత దూషణలపై కాదని నాయకులు అన్నారు.ప్రజా సమస్యలపై ప్రశ్నించడానికి,ప్రభుత్వ విధానాలను విమర్శించడానికి ప్రతి ఒక్కరికీ హక్కు ఉందని,అయితే ఆ హక్కును దుర్వినియోగం చేస్తూ రాజ్యాంగ పదవులను అవమానించేలా మాట్లాడటం సరికాదని తెలిపారు.రాజకీయ నాయకులు తమ మాటల ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.రాజ్యాంగ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం ఉండాలంటే ప్రజాప్రతినిధులు,రాజకీయ నాయకులు,పార్టీ కార్యకర్తలు బాధ్యతాయుతమైన భాషను ఉపయోగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.పదవుల గౌరవాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని,రాజ్యాంగ వ్యవస్థను బలహీనపరిచే వ్యాఖ్యలు సమాజానికి మంచి సందేశం ఇవ్వవని అన్నారు.తాత మధుపై వెంటనే చర్యలు తీసుకోకపోతే ప్రజాస్వామ్య పద్ధతిలో మరింత విస్తృతంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని దళిత సంఘాల ఐక్య వేదిక నాయకులు హెచ్చరించారు.రాజ్యాంగ పదవులను అవమానించే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే రాజకీయాలకు అతీతంగా ఖండించాల్సిన అవసరం ఉందన్నారు.రాజ్యాంగ గౌరవాన్ని కాపాడేందుకు అన్ని వర్గాలు ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. “రాజ్యాంగ పదవుల గౌరవం కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత.పదవులు వ్యక్తిగత దూషణలకు వేదికలు కావు.రాజకీయ విభేదాలు ఉన్నా,అసభ్యకరమైన భాషకు,వ్యక్తిగత దూషణలకు తావివ్వకూడదు. సభాపతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాత మధుపై ప్రభుత్వం,సంబంధిత పార్టీ నాయకత్వం వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలి”అని నాయకులు డిమాండ్ చేశారు.దిష్టిబొమ్మ దహనం కార్యక్రమంలో జయంతి ఉత్సవాల కమిటీ ప్రధాన కార్యదర్శి,నవజ్యోతి యువజన సంఘం అధ్యక్షుడు మంగళారం శ్రీనివాస్,ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షుడు పలుగుచెరువు మహేష్,నేషనల్ అంబేద్కర్ సేన రాజేంద్రనగర్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు పంబల రాజు,పోతురాజు యాదయ్య, సీనియర్ నాయకులు కోరని బాలరాజు,అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు అనుముల జాన్ పాల్,ఉప్పర్‌పల్లి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సన్న జగన్,తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు అదిరాల రవి కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగేపాగ రత్నం,నవయువత యువజన నాయకులు పలుగుచెరువు మహేందర్,ఎమ్మార్పీఎస్ ఉప్పర్‌పల్లి అధ్యక్షుడు అరింట్ల విశాల్,నేషనల్ అంబేద్కర్ సేన సర్కిల్ కన్వీనర్ గొడుగు సంజీవ,సిరిగిరి వెంకటేశం,నవజ్యోతి యువజన సంఘం మాజీ అధ్యక్షుడు బాంద్ర పద్మారావు ,యస్ .జగదీశ్వర్,రజక సంఘం యువ నాయకులు సురేష్,ఈశ్వర్, జి.రాకేష్,దళిత సంఘం నాయకుడు గడ్డం సామెల్,ఆటో టిల్లు ప్రవీణ్,నర్సింహా, గంగాధర్,గట్టుపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం..



**జన్నారం,సెప్టెంబర్08(సూర్యరేఖ)** తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేపై జరిగిన దాడిని నిరసిస్తూ ఖానాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు జన్నారం మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడాన్ని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు.బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్య జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టనున్న నేపథ్యంలో ఈ అరెస్టులు జరిగినట్లు తెలిపారు.ముందస్తుగా అరెస్టైన వారిలో సర్పంచ్ పేరం శ్రీనివాస్,సుతారి వినయ్ కుమార్,ఫజల్ ఖాన్, ఉపసర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,జాడి గంగాధర్,ప్రేమ్ సాగర్,శ్రీనివాస్ గౌడ్,యువ నాయకుడు బాధవత్ సాయికిరణ్,అప్పని సాయికుమార్,తదితర బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును హరించే విధంగా ముందస్తు అరెస్టులు చేయడం సరికాదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు.అరెస్టులతో తమ గొంతులను అణచలేరని,ప్రజా సమస్యలపై ప్రశ్నించే స్వరాలను ఆపలేరని పేర్కొన్నారు.

## మండపాల ఏర్పాటుకు ముందస్తు అనుమతి తప్పనిసరి..

**వినాయక ఉత్సవాలపై పోలీసుల నిఘా..**

**నిబంధనలు పాటిస్తేనే ప్రశాంతంగా వేడుకలు..**


**ఎస్సై గోపతి నరేష్**



**మందమర్రి,సెప్టెంబర్08(సూర్యరేఖ)** వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పోలీసుశాఖ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా గణేష్ విగ్రహాల ప్రతిష్ఠ, మండపాల ఏర్పాటుకు ముందస్తుగా పోలీసుల అనుమతి పొందడం తప్పనిసరి అని మందమర్రి ఎస్సై గోపతి నరేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.వినాయక ఉత్సవ కమిటీలు ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పోలీసుశాఖ దరఖాస్తులను పరిశీలించి అనుమతి మంజూరు చేసిన తర్వాతే మండపాలు,మైక్ సెట్లు, ఇతర ఏర్పాట్లు చేపట్టాలని స్పష్టం చేశారు.ప్రజలు, భక్తుల భద్రతతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్సై కోరారు. అనుమతి లేకుండా విగ్రహాల ప్రతిష్ఠ లేదా మండపాల ఏర్పాటు చేయరాదని తెలిపారు.పోలీసు నిబంధనలను పాటిస్తూ ఉత్సవ కమిటీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వినాయక చవితి వేడుకలను సురక్షితంగా,సౌహార్దపూర్వక వాతావరణంలో నిర్వహించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం 6గ్యారంటీలు,420 హామీలతో ప్రజలను మోసం చేసింది..

**డా.అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ నేతల వినతి పత్రం..**



**నాంపల్లి,హైద్రాబాద్, సెప్టెంబర్08(సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మోస పూరిత 6గ్యారంటీలు,420హామీలతో ప్రజలను మోసం చేసిందని ఆరోపిస్తూ జియాగూడ డివిజన్ అధ్యక్షులు నరహరిచారి నేతృత్వంలో బీఆర్ఎస్ శ్రేణులు డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావు అంబెద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు గా తెలంగాణ ఉద్యమనేతనగర్ ఉపాధ్యక్షులు యధా శ్రీనివాస్ గుప్తా హాజరై వినతి పత్రం అందజేసి మాట్లాడుతూ... రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావు అంబెద్కర్ కి విన్నవించుకున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు6గ్యారంటీలు,420 హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేసినదని,రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వంద రోజుల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తానని,అర్హులైన తెలంగాణ ప్రజలకందరికి సంక్షేమ పథకాలు అందిస్తానని ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి వరకు వాటిని విస్మరించాడన్నారు.కావున దయచేసి రాజ్యాంగ నిర్మాత అయిన మీ మాటకు గౌరవం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీలు నెరవేరేస్తారని,విశ్వాసంతో తమరికి ఈ విన్నపము విన్నవిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంతటి నరసింహులు,డివిజన్ మాజీ అధ్యక్షులు సి.బాబు.యువ నాయకులూ కిషోర్ కుమార్,హేమంత్ కుమార్,మహిళా నేతలు సంగీత,కేవన్ వినోద్,రఘునాథ్,మధు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని పరామర్శించిన కాటేదాన్ డివిజన్ నాయకులు

ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్న నాయకులు

ధైర్యంగా ఉండాలని భరోసా..

ఎమ్మెల్యేకు అండగా ఉంటామని స్పష్టం..



**రాజేంద్రనగర్,సెప్టెంబర్08 (సూర్యరేఖ)**మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై సోమవారం చోటుచేసుకున్న అనూహ్య సంఘటన నేపథ్యంలో మంగళవారం ఉదయం కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ నాయకత్వంలో పలువురు నాయకులు ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్‌తో పాటు నాయకులు కోలన్ సుభాష్‌రెడ్డి,డి.రమేష్ ముదిరాజ్, నోముల రాముయాదవ్ తదితరులు సబితా ఇంద్రారెడ్డిని కలిసి నిన్న చోటుచేసుకున్న సంఘటనకు సంబంధించిన పరిస్థితులు,వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమెతో మాట్లాడి ఘటనకు సంబంధించిన పరిణామాలపై ఆరా తీశారు.అనంతరం సబితా ఇంద్రారెడ్డికి ధైర్యం చెబుతూ ఆపద సమయంలో తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు.నిన్నటి సంఘటనపై నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రజాప్రతినిధుల పట్ల గౌరవప్రదమైన వాతావరణం ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల్లో ఉంటూ పనిచేస్తున్న సబితా ఇంద్రారెడ్డికి కార్యకర్తలు,నాయకులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...అనూహ్య సంఘటనలతో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ప్రజలు,కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని సూచించారు.సబితా ఇంద్రారెడ్డిని పరామర్శించి ఆమెకు మనోధైర్యం కల్పించడమే కాకుండా పార్టీ నాయకులు,కార్యకర్తలు ఐక్యంగా ఉండి ప్రజా సమస్యలపై మరింతగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్‌కు చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొని సబితా ఇంద్రారెడ్డికి తమ సంఘీభావాన్ని తెలిపారు.

## వినాయక చవితి ఉత్సవాలు,

నిమజ్జన కార్యక్రమాలను దిగ్విజయం చేయడంలో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి కీలకమైన పాత్ర పోషిస్తుంది..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్08( సూర్యరేఖ)** హైదరాబాద్లో వినాయక చవితి ఉత్సవాలను, నిమజ్జన కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించడంలో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి కీలకమైన పాత్ర పోషిస్తుందని,నగరంలో ప్రతిష్టాత్మకంగా జరిగే ఖైరతాబాద్ గణేష్తో పాటు ప్రతి మండపం వద్ద ఎలాంటి ఆటంకాలు లేకుండా వేడుకలు జరిగేలా ఈ సమితి పర్యవేక్షిస్తుందని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి లంగర్ హౌస్ డివిజన్ కన్వీనర్ గోపి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా గోపిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ...గణేష్ నవరాత్రి ఉత్సవాలల్లో యువత ఆధ్యాత్మిక చింతన పెంపొందించుకుంటూ,డీజే సంస్కృతికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.ప్రతి గణేష్ మండపం వద్ద ఎలాంటి ఆటంకాలు లేకుండా వేడుకలు జరిగేలా ఈ సమితి పర్యవేక్షిస్తుందని, సంపూర్ణ భాద్యత ఆయా మండపాల నిర్వాహకులు తీసుకోవాలని పిలుపు నిచ్చారు.

## ఆరు గ్యారెంటీలు--420 హామీలు అమలు చేయాలి..

అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకుల వినతిపత్రం



**నాచారం,సెప్టెంబర్08 (సూర్యరేఖ)** నాచారం,మల్లాపూర్ డివిజన్లకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను మంగళవారం ఉదయం 5 గంటల నుంచే పోలీసులు వారి ఇళ్ల నుంచి బలవంతంగా పోలీస్ స్టేషన్లకు తరలించారు.అనంతరం పోలీస్ స్టేషన్ నుంచి బయటకు వచ్చిన బీఆర్ఎస్ నాయకులు పార్టీ ఆదేశాల మేరకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు,420 హామీలను వెంటనే అమలు చేయాలని వినతిపత్రం ద్వారా కోరారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి, ప్రజల ఆకాంక్షలను గౌరవించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్,మేడల మల్లికార్జున్ గౌడ్,మేకల ముత్యంరెడ్డి,కట్ట బుచ్చన్నగౌడ్, టేకులపల్లి రామచందర్,వేముల మారయ్య,వాసు గౌడ్,శ్రీనివాస్ గౌడ్,రమణారెడ్డి, జబ్బార్,విజయ్ భాస్కర్, కార్డు శ్రీను,శాతం రమేష్,మల్లేష్,వీరు నాయక్,సురేందర్, యూసుఫ్,బోళ్ళ నరసింహ జంగం నర్సింగ్,ఒంగోలు శివ,ఈశ్వర్,వాసు, మల్లికార్జున్ గౌడ్ శ్రీనివాస్ యాదవ్,శ్రీనివాస్,లక్ష్మణ్ యాదవ్ రామకృష్ణ పాండు నాయక్ బాలరాజ్ ఆటో అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మేయర్డిప్యూటీ మేయర్‌కు పూలే దంపతుల చిత్రపటాలు..





ప్రతి ప్రభుత్వ కార్యాలయం,విద్యాసంస్థలో ఏర్పాటు చేయాలి..

నరెడ్ల శ్రీనివాస్

**మంచిర్యాల,సెప్టెంబర్08,(సూర్యరేఖ)** మహాత్మాజ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల ఆశయాలను భావితరాలకు చేరవేయడంతో పాటు,వారి సేవలను స్మరించుకునేలా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో వారి చిత్రపటాలను ఏర్పాటు చేయాలని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ కోరారు.మంగళవారం మంచిర్యాల మేయర్ ధరణి మధు,డిప్యూటీ మేయర్ చల్ల రమ్యలను కలిసి పూలే దంపతుల చిత్రపటాలను అందజేశారు.వాటిని అధికారిక కార్యాలయాల్లో గౌరవప్రదంగా ఏర్పాటు చేయాలని బీసీ సమాజ్ తరఫున విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ...పూలే దంపతుల ఆశయాలను కేవలం చిత్రపటాల ఏర్పాటుకే పరిమితం చేయకుండా, విద్యాభివృద్ధి, సామాజిక సమానత్వం,మహిళా సాధికారత, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆచరణాత్మకంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బీసీ ప్రజాప్రతినిధులు తమ అధికారిక,వ్యక్తిగత కార్యాలయాల్లో పూలే దంపతుల చిత్రపటాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలలు, ఇతర విద్యాసంస్థల్లోనూ చిత్రపటాలను ఏర్పాటు చేసి,పూలే దంపతుల జీవిత చరిత్ర,మహిళా విద్య కోసం చేసిన కృషి,సామాజిక సమానత్వం కోసం సాగించిన పోరాటాన్ని విద్యార్థులకు పరిచయం చేయాలని సూచించారు.ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో పూలే దంపతుల చిత్రపటాలను ఏర్పాటు చేసేలా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ జిల్లా కార్యదర్శి బియ్యాల సత్తయ్య, మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుతోట పద్మాదేవి,పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు ఇనవంక నాగలక్ష్మి,గాండ్ల తిలకేశ్వర రాష్ట్ర నాయకులు జక్కం రవీందర్,నాయి బ్రాహ్మణ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల చంద్రయ్య,మైనార్టీ నాయకులు ఎండి హుస్సేన్,బీసీ సమాజ్ నాయకులు గొల్ల సత్యనారాయణ, పొదిశెట్టి వినోద్,పట్టణ నాయకులు చల్ల విజయ్ కుమార్,తాటిపాముల సమ్మయ్య, పల్లపు శ్రీనివాస్,ముదిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈర్లపూడి మట్టి బిడ్డల ఘనత..



**కారేపల్లి,సెప్టెంబర్08(సూర్యరేఖ)** ఒకే వేదికపై పీహెచ్‌డీ పట్టాలు అందుకున్న డా.బానోత్ సృజన్ లాల్,డా.జి.మోనికా జాదవ్ దంపతులు గవర్నర్ శివప్రతాప్ శుక్ల,భారత్ బయోటెక్ అధినేత డా.కృష్ణ ఎల్లా,వీసీ డా.కుమార్ మొలుగురం చేతుల మీదుగా డాక్టరేట్ ప్రదానం..మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లో అత్యున్నత ప్రతిభ కనబరిచిన ఈర్లపూడి వాస్తవ్యులు తల్లిదండ్రులు బానోత్ సుందర్‌లాల్–శైలజ దంపతులకు, నియోజకవ ర్గానికి గర్వకారణం.. దివంగత మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ ఆశయాల బాటలో సుందర్‌లాల్ కుటుంబం... రాజకీయాల్లో ప్రజాసేవతో పాటు విద్యావంతులైన కుటుంబంగా నియోజకవర్గంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ సుందర్‌లాల్ కుటుంబంలో మరో అరుదైన మైలురాయి నమోదైంది.ఈర్లపూడి గ్రామానికి చెందిన దంపతులు బానోత్ సుందర్‌లాల్–శైలజ సుపుత్రుడు డా.బానోత్ సృజన్ లాల్ మరియు కోడలు డా.జి. మోనికా జాదవ్ ఇద్దరూ ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన 85వ అవస్నాతకోత్సవంలో ఒకే వేదికపై పీహెచ్‌డీ పట్టాలను అందుకొని ఉన్నత విద్యా శిఖరాలను అధిరోహించారు.ఉస్మానియా యూని వర్సిటీ లోని (మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్)నుండి అత్యున్నత పరిశోధనలు పూర్తి చేసినందుకు గాను వీరికి ఈ డాక్టరేట్ లభించింది.ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల, భారత్ బయోటెక్ అధినేత డా.కృష్ణ ఎల్లా మరియు ఉస్మానియా వైస్ ఛాన్సలర్ డా.కుమార్ మొలుగురం చేతుల మీదుగా డా బానోత్ సృజన్ లాల్,డా. జి.మోనికా జాదవ్ దంపతులు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ పట్టాలను అందుకున్నారు. నియోజకవర్గంలో ఎంతో ప్రజాదరణ పొంది,ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న దివంగత మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ ఆశయాల బాటలోనే బానోత్ సుందర్‌లాల్ కుటుంబం అటు ప్రజాసేవలోనూ,ఇటు ఉన్నత విద్యలోనూ దివంగత నేత మదన్‌లాల్ రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకుంటూ,నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్న బానోత్ సుందర్‌లాల్ పేరు ప్రస్తుతం నియోజకవర్గ వ్యాప్తంగా మారుమోగుతోంది.రాబోయే ఎన్నికల్లో ప్రధాన పోటీదారుగా ప్రజల్లో మరియు పార్టీ శ్రేణుల్లో ఆయనకు వస్తున్న మద్దతు రోజురోజుకూ పెరుగుతోంది.ఈ తరుణంలో ఆయన కుమారుడు, కోడలు ఇద్దరూ దేశంలోనే అత్యున్నతమైన డాక్టరేట్ పట్టాలు సాధించడం సుందర్‌లాల్ గారి రాజకీయ ప్రస్థానానికి మరియు కుటుంబ ప్రతిష్టకు మరింత వన్నె తెచ్చింది.రాజకీయంగా పెరిగిన మైలేజ్: ఒక పక్క ప్రజాక్షేత్రంలో చురుగ్గా ఉంటూనే,తన పిల్లలను సమాజానికి ఉపయోగపడే ఉన్నత విద్యావంతు లుగా తీర్చిదిద్దిన సుందర్‌లాల్ గారి సంస్కారానికి, దూరదృష్టికి నియోజకవర్గ ప్రజల నుండి ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. “విద్యావంతులైన కుటుంబం నుండి వచ్చిన నాయకత్వం నియోజకవర్గానికి ఎంతో అవసరం” అనే భావన ప్రజల్లో బలంగా వ్యక్తమవుతున్న నేపథ్యంలో, డా.బానోత్ సృజన్ లాల్,డా.జి.మోనికా జాదవ్ ల విద్యా విజయం సుందర్‌లాల్ కి రాజకీయంగా పెద్ద ఎత్తున సానుకూలతను ( పాజిటివ్ మైలేజ్ )తెచ్చిపెడుతోంది. ఈర్లపూడి గ్రామం నుండి ఉన్నత విద్యా శిఖరాలను అధిరోహించి డాక్టర్లుగా గుర్తింపు పొందిన ఈ దంపతుల ప్రతిభకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ ముఖ్యాధికారులు ,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు అభిమానులు బానోత్ సుందర్‌లాల్ కి,వారి కుటుంబ సభ్యులకు సామాజిక మాధ్యమాల ద్వారా,ప్రత్యక్షంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## వెండికొండ సిద్ధేశ్వర సిద్దులగుట్ట జాతరలో తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు







**శంషాబాద్,సెప్టెంబర్08(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శంషాబాద్‌లో వెండికొండ సిద్ధేశ్వర సిద్దులగుట్ట స్వామివారి జాతర చివరి రోజు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు,కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి స్థానిక భారతీయ జనతా పార్టీ నాయకులు,ఆలయ కమిటీ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకం నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం జాతర కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు,పెద్దలు,భక్తులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసిన కమిటీ సభ్యులను అభినందించారు. ప్రజలందరిపై భగవంతుని ఆశీస్సులు ఉండాలని,దేశం సస్యశ్యామలంగా ఉండాలని,ఎలాంటి విపత్తులు సంభవించకుండా ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని,ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.ప్రాంతంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించే జాతరలు ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు ఐక్యతను చాటిచెబుతాయని పేర్కొన్నారు.జాతర సందర్భంగా ఆలయానికి తరలివచ్చిన భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కమిటీ సభ్యులు చేసిన కృషిని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపాలిటీ, మండలానికి చెందిన ముఖ్య నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు,పెద్దలు నందీశ్వర్ పంతులు,బతుకు శ్రీనివాస్ యాదవ్,జగ్జీవన్ రెడ్డి,కమలమ్మ, వీరేందర్ రెడ్డి,ధన్పాల్ రెడ్డి,బండి శ్రీకాంత్ యాదవ్,నర్సింగ్ ముదిరాజ్ ,హర్షిత్ రెడ్డి,సిద్దు ముదిరాజ్,శివారెడ్డి,గిరి, శ్రీకాంత్,ప్రేమ్ కుమార్,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి పరీక్షలో ఐఐఆర్ఆర్ సరికొత్త సాంకేతికత..






**మాన్యువల్ మట్టి పరీక్షా పరికరం భారీ ఉత్పత్తి,ప్రచారానికి సాంకేతిక ఒప్పందం..**

**క్లోనెక్ ఆటోమేషన్ సిస్టమ్స్‌తో ఐసీఏఆర్--ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ ఒప్పందం..**

**రైతులకు వేగవంతమైన మట్టి ఆరోగ్య పరీక్షలు అందించడమే లక్ష్యం..**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్08(సూర్యరేఖ)** రైతులకు మట్టి ఆరోగ్యంపై వేగంగా,సులభంగా అవగాహన కల్పించేందుకు హైదరాబాద్‌లోని ఐసీఏఆర్--ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ కీలక ముందడుగు వేసింది.మట్టి పరీక్షలను సులభతరం చేసే మాన్యువల్ మట్టి పరీక్షా పరికర సాంకేతికతను దేశవ్యాప్తంగా భారీ స్థాయిలో ఉత్పత్తి చేసి,ప్రచారం చేసేందుకు కర్ణాటకకు చెందిన క్లోనెక్ ఆటోమేషన్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో సాంకేతిక అనుమతి ఒప్పందం కుదుర్చుకుంది.ఈ ఒప్పందం 08.09.2026న అగ్రిన్నోవేట్ ఇండియా లిమిటెడ్ ద్వారా కుదిరింది.మట్టి సాంకేతికత,వ్యవసాయ సమాచార సేకరణ,మేఘ ఆధారిత సేవల రంగాల్లో పనిచేస్తున్న క్లోనెక్ సంస్థ ఈ సాంకేతికతను ఉపయోగించి మాన్యువల్ మట్టి పరీక్షా పరికరాలను తయారు చేసి దేశవ్యాప్తంగా రైతులకు అందుబాటులోకి తీసుకురానుంది.తన మార్కెటింగ్,సరఫరా వ్యవస్థ ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాలకు ఈ పరికరాలను చేరవేయాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.ఈ మట్టి పరీక్షా పరికరం తేలికగా తరలించుకునే విధంగా,సులభంగా వినియోగించుకునేలా రూపొందించబడింది.మట్టిలోని భౌతిక,రసాయన,జీవ సంబంధిత లక్షణాలను వేగంగా పరీక్షించే అవకాశం ఈ పరికరం ద్వారా లభిస్తుంది.దీంతో రైతులు తమ పొలంలోని మట్టి పరిస్థితిని త్వరగా తెలుసుకుని పంటలకు అవసరమైన పోషకాలు,ఎరువుల వినియోగంపై మెరుగైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఏర్పడుతుంది.మట్టి ఆరోగ్యాన్ని అంచనా వేసే పరీక్షలు ఖర్చుతో కూడుకున్నవిగా,సమయం పట్టేవిగా ఉండే పరిస్థితుల్లో ఈ సాంకేతికత రైతులకు ఉపయోగకరంగా మారనుందని అధికారులు తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ పరికరాల ఉత్పత్తి,అందుబాటు పెరిగితే రైతులకు తమ పొలాల మట్టి స్థితిగతులను స్వయంగా తెలుసుకునే అవకాశం మరింత విస్తరిస్తుందని పేర్కొన్నారు.ఒప్పందంపై క్లోనెక్ ఆటోమేషన్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన విష్ణుప్రసాద వి.భట్,ఐఐఆర్ఆర్ సంచాలకులు శ్రీనివాస్ ప్రసాద్ సంతకాలు చేశారు.అగ్రిన్నోవేట్ ఇండియా లిమిటెడ్ సహకారంతో కుదిరిన ఈ ఒప్పందం ద్వారా పరిశోధనా సంస్థలో అభివృద్ధి చేసిన సాంకేతికతను రైతుల క్షేత్రస్థాయికి తీసుకెళ్లేందుకు మార్గం సుగమం కానుంది.మట్టి పరీక్షల ఆధారంగా పంటల సాగులో శాస్త్రీయ పద్ధతులను ప్రోత్సహించడం,ఎరువుల వినియోగాన్ని సమర్థవంతం చేయడం,మట్టి ఆరోగ్యాన్ని కాపాడటం వంటి అంశాలకు ఈ సాంకేతికత దోహదపడుతుందని భావిస్తున్నారు.

# నేపాల్ వరదల్లో గల్లంతైన మణికొండవాసి ధన్పాల్‌రెడ్డి

**బాధిత కుటుంబాన్నిపరామర్శించిన ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్**

**ఆచూకీ కోసం ప్రభుత్వపరంగా అన్ని విధాలా కృషి చేస్తామని భరోసా..**

**కేంద్ర విదేశీ వ్యవహారాలశాఖ,నేపాల్ అధికారులతో సమన్వయంగా గాలింపు చర్యలు వేగవంతం చేస్తామని హామీ..**



**మణికొండ,సెప్టెంబర్08(సూర్యరేఖ)** మణికొండకు చెందిన ధన్పాల్‌రెడ్డి నేపాల్‌యాత్రకు వెళ్లి ఇటీవల అక్కడ సంభవించిన వరద ప్రమాదంలో గల్లంతైన ఘటన కుటుంబ సభ్యుల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.రీఛా టూర్స్ అండ్ ట్రావెల్స్ ద్వారా నేపాల్‌యాత్రకు వెళ్లిన ధన్పాల్‌రెడ్డి వరదల కారణంగా గల్లంతైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ప్రమాదం జరిగి రోజులు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఆయన ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.తమ కుటుంబ సభ్యుడి జాడ ఎప్పుడు తెలుస్తుందోనని ఎదురుచూస్తూ కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు .ఈ విషాదకర ఘటన విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మణికొండలోని ధన్పాల్‌రెడ్డి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.కుటుంబ సభ్యులతో మాట్లాడి జరిగిన ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆపద సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని,ధన్పాల్‌రెడ్డి ఆచూకీ కోసం ప్రభుత్వపరంగా అన్ని విధాలా కృషి చేస్తామని భరోసా కల్పించారు.కుటుంబ సభ్యుల ఆవేదనను ఓపికగా విన్న ఎమ్మెల్యే వారికి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ...ధన్పాల్‌రెడ్డి ఆచూకీ కనుగొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు కేంద్ర విదేశీ వ్యవహారాలశాఖ,నేపాల్‌ప్రభుత్వ అధికారులు,స్థానిక యంత్రాంగంతో సమన్వయం చేసుకుని గాలింపు చర్యలను మరింత వేగవంతం చేసేలా ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని చెప్పారు.ధన్పాల్‌రెడ్డి ఆచూకీ లభించే వరకు కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తామని స్పష్టం చేశారు.విదేశీ ప్రాంతంలో జరిగిన ఈ ఘటనపై సంబంధిత అధికారులతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తూ అవసరమైన సమాచారాన్ని కుటుంబ సభ్యులకు చేరవేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతామని తెలిపారు.బాధిత కుటుంబం ఎలాంటి ఆందోళనకు గురికావద్దని,ప్రభుత్వ యంత్రాంగం నుంచి అవసరమైన సహకారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.నేపాల్‌లో వరదల కారణంగా గల్లంతైన ధన్పాల్‌రెడ్డి క్షేమంగా తిరిగి కుటుంబ సభ్యుల చెంతకు చేరుకోవాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.ఆయన ఆచూకీ కోసం అధికార యంత్రాంగం చేపట్టే గాలింపు చర్యలు ఫలించి త్వరలోనే కుటుంబానికి శుభవార్త అందాలని స్థానికులు కోరుతున్నారు.ఈ పరామర్శ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌తో పాటు గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్,మాజీ కార్పొరేటర్ ఫ్లోర్‌లీడర్ రామకృష్ణారెడ్డి,నార్సింగి మార్కెట్ చైర్మన్ వేణుగౌడ్,మణికొండ సర్కిల్ పార్టీ అధ్యక్షుడు శ్రీరామ్,కుమార్,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు వినతిపత్రం సమర్పించిన బిఆర్ఎస్ శ్రేణులు



**మేడ్చల్,సెప్టెంబర్08(సూర్యరేఖ)** గుండ్ల పోచంపల్లి డివిజన్ పరిధిలోని కండ్లకోయలో బిఆర్ఎస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కదానిని పూర్తిస్థాయిలో నెరవేర్చలేకపోయిందని ఆరోపించారు.తప్పుడు హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గద్దె దిగే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి పథంలో దూసుకెళ్లిన తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ సమస్యల సుడిగుండంలోకి నెట్టిందని మండిపడ్డారు.ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని,రైతులు,విద్యార్థులు, నిరుద్యోగులు,మహిళలు,ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ప్రజా సమస్యలపై స్పందించకపోతే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తే ప్రజల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుంది.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని నాయకులు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతల నిర్మాణంతో నీటి భద్రతకు బాట..

**ఎంపీడీఓ రాజేశ్వర్**





**మందమర్రి,సెప్టెంబర్08(సూర్యరేఖ)** వర్షపు నీటిని సమర్థవంతంగా సంరక్షించి భవిష్యత్‌లో నీటి కొరతను అధిగమించేందుకు ఇంకుడు గుంతల నిర్మాణం కీలకమని మందమర్రి ఎంపీడీఓ ఎన్.రాజేశ్వర్ అన్నారు.ప్రతి చుక్క వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భజలాలను పెంపొందించేందుకు ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మండలంలోని పొన్నారం, సారంగపల్లి గ్రామ పంచాయతీల్లో మంగళవారం ఆయన పర్యటించారు.తెలంగాణ జలసిరి కార్యక్రమంలో భాగంగా పంట కుంట,ఇంకుడు గుంతల నిర్మాణాలకు భూమిపూజ చేశారు. అనంతరం గ్రామాల్లో కొనసాగుతున్న ఇంకుడు గుంతల నిర్మాణాలను పరిశీలించి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు.వర్షాకాలంలో పెద్ద మొత్తంలో నీరు భూమిపై నుంచి ప్రవహిస్తూ వృథాగా వెళ్లిపోతుందని,అదే నీటిని ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి మళ్లిస్తే భూగర్భ జలమట్టం పెరిగే అవకాశం ఉంటుందని రాజేశ్వర్ పేర్కొన్నారు. నీటి వనరులను కాపాడుకోవడం ప్రభుత్వ కార్యక్రమాలతోనే సాధ్యం కాదని,ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని తెలిపారు.ఇంటి ఆవరణలో స్థలం ఉన్న ప్రతి కుటుంబం ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.నీటి సంరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చినప్పుడే రాబోయే రోజుల్లో నీటి ఎద్దడిని సమర్థవంతంగా ఎదుర్కొనే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నారం సర్పంచ్ పెంచాల మధు, ఏపీఓ ఎస్తర్ డేవిడ్,ఈసీ వేమునూరి మధు,టీఏలు కుమార్,రఘు,ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు..

**రహదారి మరమ్మతులు..7వ వార్డుకు నూతన వీధిదీపాలు**

**ప్రజా సమస్యలపై సర్పంచ్ వెంకటేష్ ప్రత్యేక దృష్టి**



**మందమర్రి,సెప్టెంబర్08(సూర్యరేఖ)**గ్రామస్థులు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ సేగ్యం వెంకటేశ్ తెలిపారు.ఇందులో భాగంగా గ్రామంలోని రహదారి,వీధిదీపాల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని ఆర్‌కే-5నుంచి గుడిపల్లి వెళ్లే రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చి మరమ్మతు పనులు చేపట్టారు. గుంతల కారణంగా వాహనదారులు,ప్రజలు ఇబ్బందులు పడటంతో పాటు ప్రమాదాల అవకాశాలు ఉండటంతో తక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.అలాగే గ్రామపంచాయతీ పరిధిలోని 7వ వార్డులో చాలాకాలంగా వీధిదీపాలు వెలగకపోవడంతో రాత్రివేళ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారంగా నూతన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసి ప్రారంభించారు. వీధిదీపాల ఏర్పాటుతో కాలనీలో రాత్రివేళ వెలుతురు,భద్రత మెరుగుపడుతుందని సర్పంచ్ పేర్కొన్నారు.గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు,సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ వెంకటాపూర్ అభివృద్ధికి కృషి చేస్తానని సేగ్యం వెంకటేశ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శి రాజేష్,గ్రామస్థులు పాల్గొన్నారు.రహదారి మరమ్మతులు, వీధిదీపాల ఏర్పాటు చేపట్టిన సర్పంచ్‌కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ట్రాఫిక్ పోలీసు విధులకు విఘాతం కలిగిస్తూ దుర్భాషలాడిన వ్యక్తి అరెస్ట్..




**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్08(సూర్యరేఖ)** నాంపల్లి పరిధిలోని తాజ్ ఐలాండ్ జంక్షన్ వద్ద విధి నిర్వహణలో ఉన్న ట్రాఫిక్ పోలీసులపై దాడికి దిగి,విధులకు తీవ్ర విఘాతం కలిగించిన వ్యక్తిపై నాంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.కేసు వివరాల్లోకి వెళితే...అబిడ్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న హోంగార్డు రవీందర్ సెప్టెంబర్ 7న అధికారుల ఆదేశాల మేరకు డబ్ల్యూఏఎస్ఐ వాణిశ్రీ,హోంగార్డు విజయ్ కుమార్లతో ట్రాఫిక్ ఉల్లంఘనలను రికార్డ్ చేయడానికి గాంధీ భవన్ వైపు నుండి నాంపల్లి టిజంక్షన్ వైపు హెల్మెట్ లేకుంటే ద్విచక్రవాహనంపై వస్తున్న వాహనదారుడిని గమనించి ఫోటో తీశారు.దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన ఆ వాహనదారుడు రాంగ్ రూట్లో వచ్చి,విధి నిర్వహణలో ఉన్న రవీందర్ను దుర్భాషలాడుతూ దౌర్జన్యానికి దిగాడు.అతనితో పాటు ఉన్న భార్య కూడా పోలీసులపై అసభ్యకర పదజాలంతో దూషిస్తూ సంఘటనను మొబైల్ ఫోన్ ద్వారా వీడియో తీసింది.అనంతరం విధులు నిర్వర్తిస్తున్న పోలీసులను బెదిరించి,విధులకు విఘాతం కలిగించిన ఆ దంపతులు తమ ద్విచక్రవాహనంపై అధిక వేగంతో అక్కడి నుండి పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదు మేరకు నాంపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.8న నిందితుడు మహమ్మద్ రిజ్వాన్ 28ను అదుపులోకి తీసుకుని,ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకుని నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచారు.

## సభాపతిని దుర్భాషలాడటం హేయనీయం..

ఎమ్మెల్సీ తాతా మధును బర్తరఫ్ చేయాలి..

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఎండీ అవేజ్ ఖాన్





**మరిపెడ,సెప్టెంబర్08(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు దుర్భాషలాడటం హేయనీయమని, వెంటనే తాత మధును బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఎండీ అవేజ్ ఖాన్,కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,మరిపెడ పట్టణ అధ్యక్షుడు బానోతు రాంలాల్ అన్నారు.స్పీకర్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీల వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం కాంగ్రెస్ శ్రేణులు మున్సిపల్ కేంద్రంలో తాతా మధు దిష్టి బొమ్మకు శవయాత్ర నిర్వహించారు.అనంతరం ఆర్ అండ్ బీ అతిథి గృహం ఎదుట దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకుని నిలువరించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ పరిశీలకులు అవేజ్ ఖాన్ మాట్లాడుతూ...కేసీఆర్ రచించిన పథకం ప్రకారం అసెంబ్లీ ఆవరణలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అభివృద్ధికి ఆటంకం కలిగించేలా వ్యవహరించారన్నారు.దళిత స్పీకర్ ను దారుణమైన పదజాలంతో దూషించటం సిగ్గుచేటన్నారు.పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ దళితులను మోసం చేసిందని,ఇప్పటికి అదే అహంకారం ప్రదర్శిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కాలం సునీత రవీందర్ రెడ్డి,కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ ఐలమల్లు, మాజీ పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్,కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు,సర్పంచ్ లు,నాయకులు, కార్యకర్తలు ,వార్డు, గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# గండిపేటలో జిల్లా విద్యాశాఖాధికారి ఆకస్మిక తనిఖీలు..







ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా కార్యకలాపాల పరిశీలన..

ప్రాథమిక అక్షరాస్యత,సంఖ్యా పరిజ్ఞానం అమలుపై సమీక్ష..

విద్యార్థుల అభ్యసన స్థాయిని స్వయంగా పరిశీలించిన జిల్లా విద్యాశాఖాధికారి

**గండిపేట,సెప్టెంబర్08(సూర్యరేఖ)** రంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.వెంకటేశ్వర్లు మంగళవారం ఉదయం గండిపేట మండలంలో ఆకస్మికంగా పర్యటించి పలు ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా బండ్లగూడ ఉన్నత ప్రాథమిక పాఠశాల,హిమాయత్‌సాగర్ ఉన్నత ప్రాథమిక పాఠశాలలను సందర్శించి అక్కడ కొనసాగుతున్న విద్యా కార్యకలాపాలను పరిశీలించారు.ప్రత్యేకంగా ప్రాథమిక అక్షరాస్యత,సంఖ్యా పరిజ్ఞానం కార్యక్రమం అమలు తీరును సమీక్షించారు.పాఠశాలల్లో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించిన జిల్లా విద్యాశాఖాధికారి తరగతి గదులను స్వయంగా సందర్శించి విద్యార్థుల అభ్యసన స్థాయిని అంచనా వేశారు.ప్రాథమిక అక్షరాస్యత,సంఖ్యా పరిజ్ఞానం కార్యక్రమాల అమలు విధానం,విద్యార్థుల చదువు స్థాయి, పనిపుస్తకాలు,నోటుపుస్తకాలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.బండ్లగూడ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో నేరుగా మాట్లాడిన ఆయన వారి చదవడం, రాయడం,సంఖ్యలను గుర్తించడం,లెక్కలు చేయడం వంటి ప్రాథమిక విద్యా సామర్థ్యాలను స్వయంగా పరీక్షించారు.విద్యార్థుల సమాధానాలను పరిశీలిస్తూ వారి అభ్యసన స్థాయిపై వివరాలు తెలుసుకున్నారు.అనంతరం హిమాయత్‌సాగర్ ఉన్నత ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడి విద్యార్థులతో మమేకమై ప్రాథమిక విద్యా సామర్థ్యాలను పరిశీలించారు.విద్యార్థులు చదవడం,రాయడం,సంఖ్యా పరిజ్ఞానం వంటి ప్రాథమిక నైపుణ్యాలను పటిష్టంగా సాధించేలా ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి సూచించారు.విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరిచేందుకు తరగతి గది బోధనకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని,ప్రతి విద్యార్థి స్థాయిని గుర్తించి అవసరమైన విధంగా ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.పాఠశాలల్లో అమలు చేస్తున్న కార్యక్రమాల రికార్డులు సక్రమంగా నిర్వహించడంతో పాటు వాటి ఫలితాలు విద్యార్థుల అభ్యసనలో ప్రతిబింబించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.కేవలం రికార్డుల నిర్వహణకే పరిమితం కాకుండా విద్యార్థులలో వాస్తవిక అభ్యసన సామర్థ్యాలు పెంపొందేలా బోధనా ప్రక్రియ కొనసాగాలని స్పష్టం చేశారు.విద్యార్థుల భవిష్యత్తుకు ప్రాథమిక విద్య ఎంతో కీలకమని,ఈ దశలోనే చదవడం,రాయడం,సంఖ్యా పరిజ్ఞానం వంటి నైపుణ్యాలు బలంగా ఏర్పడేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ ఆకస్మిక తనిఖీల సందర్భంగా గండిపేట మండల విద్యాశాఖాధికారి,సంక్షిప్త వనరుల సమన్వయకర్తలు,సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నిరసనలకు కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతోంది..






కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ ఇంటి వద్ద పోలీసుల మోహరింపు..

ఇంట్లో లేరని చెప్పినా ఇంటి వద్దే కాపు కాశారన్న నాయకులు..

అరెస్టులతో ప్రతిపక్ష గొంతు నొక్కలేరని బీఆర్ఎస్ హెచ్చరిక..

**రాజేంద్రనగర్,సెప్టెంబర్08(సూర్యరేఖ)** మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విషయంలో సోమవారం చోటుచేసుకున్న ఘటనకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చిన ధర్నాల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర భయాందోళనకు గురవుతోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.ఈ నేపథ్యంలో మంగళవారం మాజీ కౌన్సిలర్,కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ నివాసానికి పోలీసులు చేరుకోవడంపై నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంకటేష్ ఇంట్లో లేరని కుటుంబ సభ్యులు స్పష్టంగా తెలిపినప్పటికీ పోలీసులు అక్కడి నుంచి వెళ్లకుండా ఇంటి వద్దే కాపు కాశారని,దీంతో కుటుంబ సభ్యుల్లో ఆందోళన కలిగించే పరిస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.నిరసన కార్యక్రమాలను అడ్డుకునేందుకు ప్రతిపక్ష నాయకుల ఇళ్ల వద్ద పోలీసులు మోహరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వారు విమర్శించారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని,ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను నిరసనలకు వెళ్లకుండా అడ్డుకోవడం,అరెస్టులకు ప్రయత్నించడం ప్రజాస్వామ్యాన్ని పరిహసించడమే నని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు.ప్రజా సమస్యలపై ప్రశ్నించే హక్కును ఎవ్వరూ హరించలేరని,శాంతియుతంగా నిరసనలు తెలిపే ప్రతిపక్ష నాయకులను భయపెట్టేందుకు పోలీసు వ్యవస్థను ఉపయోగించుకోవడం సరికాదని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ నిరసనలంటే ఎందుకింత భయమని ప్రశ్నించారు.సబితా ఇంద్రారెడ్డి విషయంలో జరిగిన ఘటనపై ప్రజల్లో ఉన్న ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని,ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు తెలిపేందుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.అరెస్టులు,పోలీసుల మోహరింపులతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల గొంతు నొక్కలేరని స్పష్టం చేశారు.ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను నిరంతరం ఎండగడుతూ ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామని హెచ్చరించారు.ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగుతుందని,ఎలాంటి ఒత్తిళ్లకు,భయపెట్టే చర్యలకు వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.కాటేదాన్ డివిజన్‌లో పార్టీ నాయకులు,కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని పోలీసులు వ్యవహరించడం మానుకోవాలని,ప్రజాస్వామ్య హక్కులను గౌరవించాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చిన నిరసన కార్యక్రమాలను అడ్డుకునే ప్రయత్నాలు చేసినా ప్రజల తరఫున తమ పోరాటం ఆగదని నాయకులు స్పష్టం చేశారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధును వెంటనే సస్పెండ్ చేయాలి..

తాతా మధు దిష్టిబొమ్మ దగ్ధం..

కాంగ్రెస్ పార్టీ ర్యాలీలో సందడి చేసిన తెదేపా జెండాలు..



**ఖమ్మం,సెప్టెంబర్08(సూర్యరేఖ)** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా-మధును తక్షణమే సస్పెండ్ చేయాలని కోరుతూ కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్రూ అర్జున్ రావు ఆధ్వర్యంలో కల్లూరు మండలం కార్యకర్తల నాయకుల సమక్షంలో భారీ ర్యాలీ నిర్వహించి కేటీఆర్,తాత మధు దిష్టిబొమ్మలను మెయిన్ సెంటర్లో దానం చేయటం జరిగింది.తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ని తిట్టడం అనేది సభా హక్కుల ఉల్లంఘన అవుతుంది.పబ్లిక్ సర్వెంట్ ని దూషించటం పరువు నష్టం..కావున ఎమ్మెల్సీ తాత మధు ప్రవర్తనపై శాసనమండలి చైర్మన్ కూడా తగు చర్యలు తీసుకోవాలని, ఎస్సీ,ఎస్టీ కేసును నమోదు చేయాలని,ఎమ్మెల్సీ తాత మధుని పదవి నుండి తీసివేయాలని నిరసన ర్యాలీ చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని కల్లూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది..

## మందమర్రిలో బీఆర్ఎస్ రాస్తారోకో..పలువురు నాయకుల అరెస్ట్




**మందమర్రి,సెప్టెంబర్08(సూర్యరేఖ)**ప్రభుత్వ విధానాలు, ఎన్నికల హామీల అమలులో జాప్యాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మందమర్రిలో ఆందోళన చేపట్టారు. టీబీజీకేఎస్ కార్యాలయం నుంచి సింగరేణి పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించిన నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.అనంతరం కోల్‌బెల్ట్ రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు.ఆరు గ్యారంటీలు,ఎన్నికల హామీలు, డిక్లరేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు,ప్లకార్డులతో నిరసన తెలిపారు. రాస్తారోకోతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో పోలీసులు రంగంలోకి దిగారు.రోడ్డుపై బైఠాయించిన బీఆర్ఎస్ నాయకులు,మహిళలను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ హామీలను అమలు చేసే వరకు ప్రజల తరఫున ఉద్యమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.మాజీ మహిళా మంత్రులపై జరిగిన పోలీసుల చర్యలను నిరసిస్తూ ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, టీబీజీకేఎస్, యువజన,విద్యార్థి,మహిళా పాల్గొన్నారు.

## బెల్లంపల్లి పీజీ కళాశాలలో ప్రవేశాలకు వెబ్ ఆప్షన్స్




**బెల్లంపల్లి,సెప్టెంబర్08(సూర్యరేఖ)** బెల్లంపల్లి ప్రభుత్వ పీజీ కళాశాలలో ఎంఏ ఇంగ్లీష్, ఎంఏఇ పొలిటికల్ సైన్స్,ఎంకాం కోర్సుల్లో ప్రవేశాలకు ఈనెల 8నుంచి10వ తేదీ వరకు వెబ్ ఆప్షన్స్ నమోదు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.సీపీగెట్--2026లో ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు ఉత్తీర్ణులు కాని ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు అవకాశం ఉందన్నారు .ఈనెల 14న సీట్ల కేటాయింపు ఉంటుందని పేర్కొన్నారు. వివరాలకు 9959269975 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.


# రాజేంద్రనగర్ మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం..

**మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలకు 24మంది ఎంపిక..**

**సెప్టెంబరు 9న దుర్గానగర్‌లోని దుర్గా కన్వెన్షన్‌లో పురస్కార ప్రదానోత్సవం..**

**ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్08(సూర్యరేఖ)** జేంద్రనగర్ మండల పరిధిలో విద్యారంగానికి విశేష సేవలందిస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి ఘనంగా సత్కరించేందుకు మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార ప్రదానోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి.ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా సెప్టెంబరు 9న రాజేంద్రనగర్ మండలం దుర్గానగర్‌లోని దుర్గా కన్వెన్షన్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.మధ్యాహ్నం 12.30 గంటలకు భోజన కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం ప్రారంభం కానుంది.రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేయనున్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు బోధనలో ప్రత్యేక ప్రతిభ కనబరుస్తూ,విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి ఈ పురస్కారాలకు ఎంపిక చేశారు.రాజేంద్రనగర్ మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలు,గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న మొత్తం 24మంది ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాల జాబితాలో చోటు దక్కించుకున్నారు. మైలార్‌దేవ్‌పల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన సీమా చంద్రకళ హిందీ సహాయ ఉపాధ్యాయురాలిగా,అదే పాఠశాలకు చెందిన డి.బాలకృష్ణ తెలుగు సహాయ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు.శివరాంపల్లి జెడ్పీహెచ్ఎస్ నుంచి జె.శ్రీదేవి జీవశాస్త్రం,బీఎస్ వరప్రసాద్ సాంఘికశాస్త్రం విభాగాల్లో ఎంపికయ్యారు.పద్మశాలిపురం జెడ్పీహెచ్ఎస్ నుంచి షబ్బీర్ అహ్మద్ ఆంగ్ల ఉపాధ్యాయుడిగా,బుద్వేల్ ప్రభుత్వ పాఠశాల నుంచి ఎ.అశోక్‌కుమార్ సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడిగా పురస్కారానికి ఎంపికయ్యారు.రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి డి.పద్మ,ఎన్.నవనీత,కె.శారద గణిత ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.లక్ష్మీగూడ ఎంపీపీఎస్ పాఠశాలకు చెందిన వై.రమయ్య ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా, రాజేంద్రనగర్ జీపీఎస్ పాఠశాలకు చెందిన జి.దీపిక ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు .శ్రీరామ్‌నగర్ ఎంపీపీఎస్ నుంచి జి.లత,గగన్‌పహాడ్ యూపీఎస్ నుంచి ఎం.రేణుక,శివరాంపల్లి ఎంపీపీఎస్ నుంచి కృష్ణవేణి,వాంబే కాలనీ ఎంపీపీఎస్ నుంచి పి.తిరుపతయ్య,హైదర్‌గూడ ఎంపీపీఎస్ నుంచి ఎస్.భాస్కర్,అత్తాపూర్ హైవే ఎంపీపీఎస్ నుంచి సి.ఎస్.లావణ్య,ఉప్పర్‌పల్లి ఎంపీపీఎస్ నుంచి కె.శిరీష,ప్రేమావతిపేట ఎంపీపీఎస్ నుంచి మునీరా బేగం,ఎన్‌టీఆర్ నగర్ యూఎం ఎంపీపీఎస్ నుంచి షైనాజ్ ఉన్నిసా, హసన్‌నగర్ వి.యూ జీపీఎస్ నుంచి అస్మా అంజుమ్ ఎంపికయ్యారు. చింతల్‌మెట్‌లోని బాలికల గురుకుల పాఠశాలకు చెందిన కృష్ణమ్మ భౌతికశాస్త్ర ఉపాధ్యాయురాలిగా,రాజేంద్రనగర్ బాలుర గురుకుల పాఠశాలకు




చెందిన రామకృష్ణరెడ్డి ఆంగ్ల ఉపాధ్యాయుడిగా, రాజేంద్రనగర్‌లోని బాలికల గురుకుల పాఠశాలకు చెందిన డాక్టర్ ఎం.రాములమ్మ రసాయనశాస్త్ర అధ్యాపకురాలిగా పురస్కారాలకు ఎంపికయ్యారు.మండల స్థాయిలో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను సత్కరించడం ద్వారా వారిలో మరింత ఉత్సాహాన్ని పెంపొందించడంతో పాటు విద్యార్థుల భవిష్యత్తు కోసం చేస్తున్న కృషికి గుర్తింపు లభించనుంది.ఉపాధ్యాయుల అంకితభావం, బాధ్యత, విద్యార్థుల పట్ల చూపుతున్న శ్రద్ధను గుర్తిస్తూ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.మండల విద్యాశాఖాధికారి కార్యాలయం,పాఠశాల సముదాయాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు,ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఈ పురస్కార ప్రదానోత్సవాన్ని నిర్వహించనున్నారు.విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయులకు సముచిత గౌరవం కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేసి,పాలించే నైతిక హక్కు కోల్పోయింది..





**డా.అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం..**

**నిరసించి స్పృహ తప్పి కుప్పకూలిన జీవన్ సింగ్,ఆసుపత్రిలో చికిత్స,ఆందోళనలో పార్టీ శ్రేణులు..**

**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్08(సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను 420 హామీలను తుంగలో తొక్కి నేటికీ అమలు చేయలేక పోయిందని ఆరోపిస్తూ మీ ద్వారానైనా అమలుకు నోచుకుంటుదని ఆశిస్తున్నామని కార్వాన్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఠాగూర్ జీవన్ సింగ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో వివిధ డివిజన్ల నాయకులతో కలసి గుడిమల్కాపూర్ డివిజన్ పరిధి పి.వి.ఎం.ఆర్ ఎక్స్‌ప్రెస్ రోడ్డులో గల డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావు అంబెడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో భాగంగా భారీగా పాల్గొన్న శ్రేణులతో రహదారి దిగ్భంధనం చేసి ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాతో భారీగా ట్రాఫిక్ స్తంభించి పోవడంతో రంగంలోకి దిగిన పోలీస్ లు నాయకున్ని,పార్టీ శ్రేణులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ క్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఠాగూర్ జీవన్ సింగ్ అస్వస్థతకు గురై సొమ్మసిల్లి పడిపోవడం జరిగింది.పరిస్థితి గమనించిన నాయకులూ హుటాహుటిన ప్రవేట్ ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించారు.ఈ సందర్భంగా జీవన్ సింగ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన100 రోజులల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్థాన్న ఆరు గ్యారెంటీలను 420 హామీలను వెయ్యి రోజులైనా అమలుకు నోచుకోవడం లేదని ఆగ్రహంతో వినమ్రతా



పూర్వకంగా అంబెడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి,మీ ద్వారా నైనా రేవంత్ రెడ్డికి సద్బుద్ధి ప్రసాదింప జేయాలని కోరడం జరిగిందన్నారు.కుక్క తోక వంకర అన్నచందంగా తీరు మారకపోతే నైతిక భాధ్యత వహించి ముఖ్యమంత్రి రాజీనామా చేయాలన్నారు.ఇప్పటికే ముఖ్యమంత్రి ప్రజలను పాలించే హక్కు కోల్పోయాడని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వివిధ డివిజన్ల నాయకులు అంబటి శ్రీనివాస్,రాములు,గున్నాల రంగారెడ్డి,శ్రీనివాస్,సోమాచారి,నరేష్,ముత్యాల భాస్కర్,దుర్గారాజ్,జగదీష్ యాదవ్,మంతటి నర్సిమ్మ,కృష్ణ దాస్,కార్తీక్,పట్లురీ రఘు, జగ్జీవన్,మైనారిటీ సెల్ కన్వీనర్ సుమేర్,తిరుపతి,మహిళా విభాగం సీనియర్ నాయకురాండ్లు,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

**రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలు, ఎన్నికల సామగ్రి పరిశీలన..**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్08(సూర్యరేఖ)**రాజేంద్రనగర్‌లోని ఈవీఎంల గోదాంను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి,రాజేంద్రనగర్ ఆర్డీఓ శ్రీధర్,తహశీల్దార్,వేర్‌హౌస్ ఇన్‌చార్జ్ బొమ్మ రాములుతో కలిసి మంగళవారం సందర్శించి త్రైమాసిక తనిఖీ నిర్వహించారు.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్‌లో భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్లు,ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు,ఇతర ఎన్నికల సామగ్రి మరియు వాటిని భద్రపరిచిన గదులను కలెక్టర్ పరిశీలించారు.ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎంలు,ఎన్నికల సామగ్రిని భద్రంగా భద్రపరుస్తున్న విధానాన్ని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఈవీఎంలు,బ్యాలెట్ యూనిట్లు,కంట్రోల్ యూనిట్లు తదితర ఎన్నికల సామగ్రికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగితెలుసుకున్నారు. గోడౌన్‌లో భద్రపరిచిన యంత్రాల సంఖ్య,వాటి భద్రత,రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు.ఈవీఎంలు మరియు ఎన్నికల సామగ్రి విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.గోడౌన్ భద్రత,సీసీటీవీ పర్యవేక్షణ,సీల్ విధానం,రిజిస్టర్ల నిర్వహణ వంటి అంశాలను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.త్రైమాసిక తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి,రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్ సీల్‌ను తెరిచి, భద్రపరిచిన ఈవీఎంలు మరియు ఇతర ఎన్నికల సామగ్రిని పరిశీలించారు.తనిఖీ ప్రక్రియ పూర్తయిన అనంతరం ఎన్నికల నిబంధనల ప్రకారం గోడౌన్‌కు తిరిగి సీల్ వేయించారు.మొత్తం ప్రక్రియ పారదర్శకంగా,రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించబడింది.

**ఎస్ఐఆర్ హియరింగ్ ప్రక్రియ పరిశీలన..**

అనంతరం రాజేంద్రనగర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న




ఎస్ఐఆర్ హియరింగ్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు.హియరింగ్‌కు హాజరవుతున్న ప్రజలతో మాట్లాడి,వారి దరఖాస్తులు మరియు సమర్పిస్తున్న పత్రాల వివరాలను తెలుసుకున్నారు.హియరింగ్ సమయంలో ప్రజలు అవసరమైన పత్రాలను సక్రమంగా సమర్పించేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.హియరింగ్ ప్రక్రియను ఎన్నికల నిబంధనలు,మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హియరింగ్‌కు వచ్చే ప్రతి దరఖాస్తుదారునికి ప్రక్రియపై స్పష్టమైన సమాచారం అందించి,వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డీఓ శ్రీధర్,తహశీల్దార్,వేర్‌హౌస్ ఇన్‌చార్జ్ రాములు,ఎన్నికల విభాగం అధికారి రవీంద్ర గుప్తా,సంబంధిత అధికారులు,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు బిజెపి,కాంగ్రెస్,బిఆర్ఎస్,సిపిఐఎం నాయకులు వై.శ్రీధర్,ఎన్.ధనుంజయ,వీర్లపల్లి నవీన్ కుమార్, జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసిన టీజీఎస్పీడీసీఎల్ ఆర్ జోన్ నూతన సిఈ గోపయ్య




**రాజేంద్రనగర్,సెప్టెంబర్08()**టీజీఎస్పీడీసీఎల్ ఆర్ జోన్ నూతన చీఫ్ ఇంజనీర్ ఎల్.గోపయ్య,రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ఈగా ఎస్.రవిప్రసాద్,లు పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.మైలార్ దేవుపల్లిలోని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్వగృహంలో సీఈ గోపయ్య, ఎస్ఈ రవిప్రసాద్,రాజేంద్రనగర్ డిఈ పి రత్నాకర్ రావు,గగన్ పహాడ్ విద్యుత్ సబ్ డివిజన్ ఏడిఈ ఈశ్వర్ ప్రసాద్,సెక్షన్ ఏఈ శ్రీనివాసు,లు శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...ప్రజలు విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.లెనిన్ కారణంగా రాబోయే మాసాల్లో మరింత వాతావరణంలో వేడి ఎక్కువగా ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారని,అందుకోసం విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా మౌలిక సదుపాయాలను పెంపొందించాలని ఆయన అధికారులకు సూచించారు.అందుకు సీఈ గోపయ్య,ఎస్ఈ రవిప్రసాద్,లు సానుకూలంగా స్పందించి క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి..

**ఐఅండ్‌పిఆర్ కార్యాలయం వద్ద నిరసన**





**హైదరాబాద్,సెప్టెంబర్08(సూర్యరేఖ)** సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయ ఆవరణలో టీజీఈజేఏసీ హైదరాబాద్ సిటీ నాయకులు కందూరి వెంకట్ కన్వీనర్,కట్కూరి శ్రీకాంత్ ఛైర్మన్ ఆధ్వర్యంలో భోజన విరామ సమయ నిరసన కార్యక్రమం నిర్వహించారు.సెప్టెంబర్ 10న చేపట్టే చలో హైదరాబాద్ మహా ధర్నాలో భాగంగా ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారుల నుండి చిన్న స్థాయి ఉద్యోగుల వరకు పెద్ద సంఖ్యలో పాల్గొని పిఆర్సి అమలు,ఆరు డిఏల విడుదల,సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు, జిపిఎఫ్ బకాయిల విడుదల, ఈహెచ్ఎస్ ఆరోగ్య పథకం అమలు మరియు వివిధ సమస్యలపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో టీజీఈజేఏసీ నాయకులు కట్కూరి శ్రీకాంత్,కందూరి వెంకట్,టీజీఓ నాయకులు కృష్ణ యాదవ్,వనజ,వెంకటేష్, సమాచార శాఖ ఉన్నతాధికారులు డి.శ్రీనివాస్, ఎస్.వెంకటేశ్వర్ రావు,హాష్మి,జైరాంమూర్తి, యామిని, సంపత్,గోవర్ధన్,టిఎన్జీఓస్ ఐఅండ్పిఆర్ యూనిట్ కార్యవర్గ సభ్యులు డి.జితేందర్,సి.నాగరాజు, రాజకు మార్, అఖిల్,ఎ. అనిల్,ఎం.మీనాక్షి, ఇందిరా, టి.దుర్గాప్రసాద్, టి.స్వర్ణలత, చిరంజీవి,శ్రీకాంత్ మరియు సమాచారశాఖ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రేలకాయపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో కనీస వసతులు కల్పించడంలో అధికారులు విఫలం..

**డీవైఎఫ్ఐ తీవ్ర ఆగ్రహం..**

**నాలుగు నెలలైనా యూనిఫాంలు,పాఠ్యపుస్తకాలు అందకపోగా,అపరిశుభ్రత మరియు లో-వోల్టేజ్ సమస్యలతో విద్యార్థులు నరకయాతన..**

**ఆదేర్ల వినయ్ కుమార్ ఆగ్రహం..**




**కారేపల్లి,సెప్టెంబర్08(సూర్యరేఖ)** రేలకాయపల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో సమస్యలు పేరుకుపోయాయని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు, సింగరేణి మండల కార్యదర్శి ఆదేర్ల వినయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ)సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో సమస్యల సర్వేలో భాగంగా ఆశ్రమ పాఠశాలను సందర్శించారు.పాఠశాల పరిసరాలు పిచ్చి చెట్లు,చెత్తాచెదారంతో నిండిపోయి అపరిశుభ్రంగా ఉన్నాయని,పశువులు,పందులకు ఆవాసంగా మారడంతోపాటు దోమల బెడద తీవ్రంగా ఉందని తెలిపారు.విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు పూర్తవుతున్నా విద్యార్థులకు ఇప్పటివరకు యూనిఫాం అందలేదని,ఎనిమిదో తరగతి విద్యార్థులకు సోషల్ పాఠ్యపుస్తకం కూడా అందలేదని పేర్కొన్నారు.మెనూ ప్రకారం భోజనం అందడం లేదని,టెండర్లు దక్కించుకున్న వారు ప్రతిరోజూ అవసరమైన సరుకులు సరఫరా చేయడం లేదని ఆరోపించారు.లో-వోల్టేజ్ విద్యుత్ సమస్య కారణంగా ఫ్యాన్లు,లైట్లు కాలిపోతున్నాయని, మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆదేర్ల వినయ్ కుమార్ అన్నారు.హాస్టల్ వార్డెన్,హెచ్ఎం ఒక్కరే ఉండటంతో పాఠశాల,హాస్టల్‌పై పూర్తిస్థాయి పర్యవేక్షణ లేకపోతోందని తెలిపారు.విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గమని ఆదేర్ల వినయ్ కుమార్ మండిపడ్డారు.విద్యాశాఖ,ఐటీడీఏ అధికారులు వెంటనే పాఠశాలను సందర్శించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గిరిజన విద్యార్థుల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నామని చెప్పే ప్రభుత్వాలు రేలకాయపల్లి ఆశ్రమ పాఠశాల దుస్థితిపై దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించకపోతే విద్యార్థులతో కలిసి ఆందోళన చేపడతామని ఆదేర్ల వినయ్ కుమార్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు దిలీప్,అనిల్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు





**సికింద్రాబాద్,సెప్టెంబర్08(సూర్యరేఖ)**మాజీ డిప్యూటీ స్పీకర్,సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావుగౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలకు నిరసనగా మంగళవారం మెట్టుగూడ అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రత్యేక నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో జాప్యం జరుగుతోందని,ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు సరైన పరిష్కారం చూపడంలో ప్రభుత్వం విఫలమవుతోందని ఆమె విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు,ప్రజా సమస్యలపై ప్రభుత్వ దృష్టిని ఆకర్షించేందుకు ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం బిజెపి ఎమ్మెల్యే పాయిలి శంకర్,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై చేస్తున్న అనుచర వ్యాఖ్యలను ఖండిస్తూ వారసిగూడ సిఐ రాజేందర్ గౌడ్ కు వినతి పత్రం అందచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కంది శైలజ,డాక్టర్ హేమ సామల, కంది నారాయణ,వనమల భాస్కర్,చింతకింది మల్లేష్, బెజ్జంకి రాజేష్,శైలేందర్,పాక సాయి, మర్పల్లి రవి,శ్రీనివాస్ గౌడ్,ఉండింటి సచిన్,వేణు గోపాల్ రెడ్డి,తుంగ లక్ష్మణ్,అమర్,బాన్సువాడ సాల్వర్,మహేందర్,నక్క మధు,జింకల మల్లేష్, ఎండి కాజా భాయ్,సునీల్,శీలం సాయియాదవ్, గుమ్మడవెల్లి మధుకర్,యాదగిరి, శివ,ఒంజరి వెంకటేష్,వనమల అనిల్,గంగాపురం ఆంజనేయులుగౌడ్, సుమలత,సుజాత,గీత,మానస, మంజు,రేణుక ఫరీదా,భాగ్యలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23,
Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713